కర్నూలు | నంద్యాల
వార్త
1 ఆగస్టు 2025 శుక్రవారం పేజీలు 4

## అశ్చర్యపోయేలా అభివృద్ధి చేస్తాం-ఎమ్మెల్యే అఖీల ప్రియ

**రుద్రవరం, జూలై 31, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయి ఏడాది కాలంలోనే సంక్షేమపథకాలు ప్రవేశపెడుతూ అటు నియోజకవర్గాన్ని ఇటు రా ష్ట్రాన్ని అశ్చర్యపోయేలా అభివృద్ధి చేసి చూపిస్తున్నామని ఆళ్లగడ్డ నియోజకవర్గ ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ అన్నారు. గురువారం మండలంలోని రుద్రవరం నుండి ఎ ర్రగుడిదినె ్న గ్రామాలకు వెళ్లె రస్తాలో నూతన వంతెన నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈసందర ్భంగా ఎమ్మెల్యే భూమా అఖీలప్రియ మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీ నాయకుల గ్రామం అయినా సరే ఇతర నాయకుల గ్రామమైన సరేప్రజల సంక్షేమం కోసం వారి అవసరాల నిమిత్తమై అభివృద్ధిని అకాంక్షిస్తు ఎర్రగుడిదిన్నె గ్రామ సమీపంలో ఆర్అండ్బికి చెందిన రూ.1.46 కోట్ల నిధులతో నూతన వంతెనను ఏరా ్పటుచేయడం జరుగుతుందన్నారు. ఏడాది



కాలంలో నియోజకవర్గంలో మేం చేసిన అభివృద్ధి పనులైతేనేమి, ప్రజలకు అందించే సంక్షేమఫలాలు అయితేనేం, మేం చేస్తున్న సేలనుచూసి అవతల పార్టీకి చెందిన నాయకులు బురదజల్లడం తప్ప గతంలో అధికారంలో ఉంటూ ప్రజలకు చేసింది ఏమి లేదన్నారు. వైసీపీ పార్టీ అధినేత ఏదిచేబితే అది చేయడం తప్ప అభివృద్ధి చేసిందంటూ ఏమి లేదన్నారు. తప్పుచేసిన వారిని శిక్షించడం తప్పు అంటే ఎలా రాష్ట్రంలో గత ప్రభుత్వంలో తప్పులుచేసిన వారు స ్వతాహాగా వారికి వారే వచ్చి చట్టానికి లొంగిపోతున్నారన్నారు. ఇప్పటికైనా అభివృద్ధికి సహకరించుకుంటూ పోతే మేం ప్రజలకు ఇంకా అబివృద్ధిని నియోజకవర్గ ప్రజలు ఆశ ్చర్యపోయేలా చేసి చూపిస్తామని ఆమె అన్నారు. ఈకార్యక్రమంలో ఆర్అండ్బి ఈఈ శ్రీధర్రెడ్డి, జేఈ వెంకటేశ్వర్రెడ్డి, ఎంపీడిఓ భాగ్యలక్ష్మీ, డిప్యూటి తహశీల్దార్ చంద్రశేఖరయ్య, వ్యవసాయ అధికారి సుమతి, విస్తరణాధికారి రాజు, పిఆర్ ఏఈ కమాల్సాహేబ్, గంగుల రాజసింహారెడ్డి, టిడిపి మండల కన్వీనర్ గెలివి రంగనాయకులు తెదేపా నాయకులు జంగా వెంకటేశ్వర్రెడ్డి, పేరూరు రామనాధ్రెడ్డి, చంద్రశేఖర్యాదవ్, లక్ష్మీకాంత్ యాదవ్, బాలరాజు యాదవ్, శ్రీనివాసులు యాదవ్, ముల్లా రజాక్, శ్రీరంగాపురం నారాయణరెడ్డి, నరసింహారెడ్డి, చంద్రయాదవ్, చిన్న బాల నరసింహులు, వెంకటరమణ, శౌరెడ్డి, తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు

## భారత్‌కి సంతాన్ ఎన్నికైన కూచిపూడి విద్యార్థులు

**: అభినందించిన రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ**

**కరూ ్నలు విద్య, జూలై 31, ప్రభాతవార్త:** నేషనల్ యూత్ ప్రాజెక్టు వారు నిర్వహిస్తున్న భారత్‌కి సంతాన్ కార్యక్రమానికి కర్నూలు జిల్లా నుండి ఎంపికైన టీజీవి ఫైన్ అర్ట్స్ అకాడమికి చెందిన కూచిపూడి విద్యార్తినిలను రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ అభినందించారు. ఈసందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ భారత్ కీ సంతాన్ కార్యక్రమానికి దక్షిణ భారతదేశం నుంచి మొత్తం 14 మందిని ఎంపిక చేయగా అందులో కర్నూలు నగరానికిచెందిన ముగ్గురు అమ్మాయిలు ఏపీ తరుపున ఎన్నిక కావడం మన కర్నూలు జిల్లాకు గర్వకారణమన్నారు. భారత్‌కి సంతాన్ కార్యక్రమానికి ఎంపికైన మీరు నేషల్ యూత్ ప్రొగ్రామ్ వారు నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొంటు దేశంలో ఉన్న వివిధ బాషలు వాటి సంస్కృతి సాంప్రదాయాలను వివరిస్తు ప్రదర్శనలు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఇందులో భాగంగా మీరు ఇప్పటే కేరళ రాష్ట్రంలో ఉన్న తిరుచూరులో శిక్షణ పొంది రావడం అభినందనీయమన్నారు. అలాగే టీజీవి ఫైన్ అర్ట్స్ అకాడమి అధ్యక్షులు డాక్టర్ కెవి భార్గవ్ కుమార్ 14 దేశాలతో కూడిన సౌత్ ఏషియా సమైక ్యత సంస్థ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఎంపిక కావడం అభినందనీయమన్నారు. కార్యక్రమానికి ఎన్నికైన కూచిపూడి విద్యార్థినిలు లిఖీత సత్యశ్రీ మధుహాసికలను టీజీ అభినందించారు.



## పాల నురగలతో.. ఉపొంగుతున్న కృష్ణమ్మ..!

### 8 గేట్లతో దిగువకు సాగిపోతున్న వరద ప్రవాహం



**శ్రీశైలంప్రాజెక్టు, జులై31, ప్రబాతవార్త** పాల నురుగలతో కృష్ణమ్మ ఉప్పొంగుతూ జలసవ్వళ్లతో సాగిపోతుంది కృష్ణమ్మ. వరద నీటి ప్రవాహ వేగం శ్రీశైలం డ్యాంకు మరింత పెరగడంతో జలాశయం ఇంజనీర్లు క్రస్ట్‌గేట్ల సంఖ్యాను పెంచుతూ నీటిని సాగర్‌కు విడుదల చేస్తున్నారు. వస్తున్న వరద నీటిని ఎప్పటికప్పుడు ఇంజనీర్లు అంచనా వేస్తు అప్రమత్తంగా ఉంటున్నారు శ్రీశైలం డ్యాం ఇంజనీర్లు. రిజర్వయర్‌కు వరద నీటి ఉదృతిని గమనిస్తూనే కుడి, ఎడమ గట్టు రెండు జలవిద్యుత్ కేంద్రాలు ఉత్పత్తి ముమ్మరంగా జరుపుతున్నారు. శ్రీశైలం కుడిగట్టు జలవిద్యుత్ ఉత్పత్తి అనంతరం 30,764 క్యూసెక్కుల నీరు, ఎడమగట్టు జలవిద్యుత్ అనంతరం 35,315 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం జరుగుతుంది. శ్రీశైలం డ్యాం నుండి స్పిల్‌వే నుండి 2,16,152 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేయడం జరుగుతుంది. 8 రెడియల్ క్రస్ట్‌గేట్లను తెరచి ఒక్కొక్క గేటు 10 అడుగుల ఎత్తుమేరకు తెరచారు. జలదారలతో కదం త్రొక్కుతూ మంచు జల్లులతో పర్యాటకులను పలకరిస్తుంది. గంగమ్మ చిరుజల్లుల పలకరింపులతో శ్రీశైలం డ్యాం వద్ద సందర్శకులు సందడి చేస్తున్నారు. ఈ క్రమంలోనే గురువారం సాయంత్రం 6 గంటల సమయానికి శ్రీశైలం డ్యాం నీటిమట్టం 882.70 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 202.9673 టియంసిలుగా ఉంది. ఎగువ పరివాహక ప్రాంతమైన జూరాల క్రస్ట్‌గేట్ల నుండి 1,79,316 క్యూసెక్కుల నీరు, విద్యుత్ ఉత్పత్తి అనంతరం 25,205 క్యూసెక్కుల నీరు, సుంకేసుల నుండి 69,138 క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లోగా శ్రీశైలం డ్యాంకు వచ్చిచేరుతుంది.

## పరిశ్రమలకు వగడువు లోపు అనుమతులు

**: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



**కర్నూలు, జూలై 31, ప్రభాతవార్త :** పరిశ్రమల స్థాపనకు వీలుగా ఆయా శాఖలు నిర్దేశించిన గడువు లోపు అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.. గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా మే 30 వ తేది నుండి జూలై 30 వ తేది వరకు 870 దరఖాస్తులు రాగా 858 దరఖాస్తులను ఆమోదించడం జరిగిందన్నారు.. మిగిలిన 12 దరఖాస్తులకు కూడా గడువు లోపు అనుమతులను మంజూరు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ కు సంబంధించి 10, కర్మాగారాల విభాగానికి సంబంధించి 1, భూగర్భ జల శాఖ కు సంబంధించి 1 దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయని, వీటికి వేగవంతంగా అనుమతులు మంజూరు చేయాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.. పరిశ్రమల శాఖ జిఎం జవహర్ బాబు, మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ మధుసూదన్ రెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈ ఈ కిషోర్ కుమార్ రెడ్డి, ఎల్డీఎం రామచంద్ర రావు, ఐలా ఛైర్మన్ రామకృష్ణారెడ్డి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రాజామ హేంద్రనాథ్, జిల్లా దళిత్ ఇండస్ట్రీస్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ దిలీప్ కుమార్, ఇతర శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

## నష్టపరిహారం ఇప్పించిన.. ఉపలోకాయుక్త

**: భూ సేకరణలో రైతుకు రూ.20 లక్షలు చెల్లింపు**

**కర్నూలు, జులై 31, ప్రభాతవార్త :** జాతీయ రహదారికి సంబంధించి సేకరించిన భూములకు నష్టపరిహారం చెల్లించే విషయంలో లోకాయుక్త సంస్థ కీలకంగా వ్యవహరించారు. ఆ మేరకు లోకాయుక్తను ఆశ్రయించిన వ్యక్తి ఫిర్యాదును విచారించిన ఉపలోపయుక్త జస్టిస్.రజిని నష్టపరిహారం చెల్లించేలా ఆదేశాలు ఇచ్చారు. ప్రకాశం జిల్లా, సి.యస్ పురం మండలం, మునునూరు గ్రామ పరిధిలో జరిగిన భూసేకరణ విషయంలో ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త సంస్థ నష్టపరిహారం ఇప్పించింది. బెంగులూరుకడప విజయవాడ ఆర్థిక కారిడార్ కోసం నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా సేకరించిన ఎ.1.72 సెంట్లు భూమికి పరిహారం చెల్లించలేదని, ప్రకాశం జిల్లా కలెక్టరు మరియు ప్రత్యేక జిల్లా కలెక్టరు (భూసేకరణ) చర్యల తీసుకోలేదని ఫిర్యాదిదారుడు పి.ఓం శివయ్య లోకాయుక్త సంస్థ నందు ఆరోపించారు. అంతేకాక సదరు భూమిని పట్టా భూమిగా నిర్ధారిస్తూ, జిల్లా కలెక్టరు మరియు ప్రత్యేక జిల్లా కలెక్టరు (భూసేకరణ) నష్టపరిహారం కోసం చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఉప లోకాయుక్త జస్టిస్ పి.రజని ఆదేశాల నేపథ్యంలో జిల్లా కలెక్టరు, మరియు ప్రత్యేక జిల్లా కలెక్టరు (భూసేకరణ) సమగ్ర నివేదికలు సమర్పించారు. అందులో సదరు భూమి ప్రైవేట్ పట్టాభూమిగా గుర్తించబడిందని, నిషేధిత జాబితా నుండి తొలగించామని పేర్కొన్నారు. రెవెన్యూ రికార్డులలో తహశీల్దార్ అవసరమైన మార్పులు చేసారు. అనంతరం ఫిర్యాదిదారుడు ఓం శివయ్యకు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ప్రాజెక్టు డైరెక్టర్, ద్వారా రూ.20,11,645/లు భూమి నష్టపరిహారంగా చెల్లించారు.

## పరిశీలనలు నిల్.. మరి సమాచారాలేవి..!

- రేషన్ దుకాణాలకు తూట్లు
- డొక్కాసీతమ్మ భోజనం నాణ్యత ఏది..
- చూసి చూడనట్లుగా జిల్లా ఉన్నతాధికారులు



**నందవరం, జూలై 31, ప్రభాతవార్త:** మండలంలో రెవినూ ్య అధికారి క్షే త్రస్థాయిలో గ్రామాల్లో పర్యటించి సచివాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు రేషన్ దుకాణాల్లో ప్రతినెల పర్యటించాలి. పరిశీలించిన పూర్తి సమాచారాన్ని జిల్లా, డివిజన్ స్థాయి అధికారులకు పంపాలి. రెవిన్యూ అధికారులు తూతూ మంత్రంగా గ్రామాల్లో పరిశీలనలు నిల్...మరి సమాచారాలు ఏవి అన్నట్లుగా వ్యవహరిసు ్తన్నారు. రెవిన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించకపోగా కనీసం విధి నిర్వహణలో భాగంగా మండల మేజిస్ట్రేట్ హోదాలో పాఠశాల విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్నభోజనం, సంక్షేమ హాస్టళ్ళ విద్యార్థులకు అందాల్సిన వసతులు వాటి నివేదికపై పరిశీలన లేకపోయే ఇకపోతే ప్రతినెల పేద కుటుంబాలకు అందుతున్న నిత్యావసరాల పంపిణిపై కన్నెత్తిచూడని వైనం. మండలంలోని రేషన్ దుకాణాల్లో ప్రజలకు అందించే నిత్యావసర వస్తువుల తూకాల్లో తూట్లు పొడుస్తున్న వైనం. అక్రమ రేషన్ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగడానికి అధికారుల అలసత్వమే కారణమని చెప్పక తప్పడం లేదు. ఒకప్పుడు ప్రజలకు రెవిన్యూ సేవలు అందించడంలో కర్నూలు జిల్లాలోనే నందవరం మొదటి స్థానంలో ఉండేది అటువంటిది ప్రస్తుతం ప్రజలకు అందించే సేవలుపక్కన పెడితే సమాచారాన్ని కూడ అందించలేని దుస్థితి కాని అటువంటి సమాచారాలను కూడ నందవరం మండల రెవిన్యూ అధికారులు అందించలేని పరిస్థితుల్లో ఉన్నారు. మండల రెవిన్యూ యంత్రాంగం పనితీరుపై ప్రజా ప్రతినిధులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గ్రామాలలో సుపరిపాలన అంటూ చెబుతూ ఉంటే నందవరంలో మాత్రం సాధారణ పాలన లేదని ప్రజలు కూటమి ప్రభుత్వంపై నిప్పులు చెరుగుతున్నారు. ఇంతా జరుగుతున్నా జిల్లా డివిజన్ స్థాయి అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తు తమకేమి పట్టనట్లుగా తమ విధులు నిర్వహించే దోరణిలో ఉన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి మండలం పై ప్రత్యేక దృష్టిసారించాలని ప్రజలు కోరుతున్నారు. మండల రెవిన్యూ అధికారి వివరణ: మండల రెవిన్యూ అధికారి కె శ్రీనివాసులు వార్తప్రతినిధి మండల రెవిన్యూకార్యాలయంలో వివరణ కోరగా మండలంలోని ప్రతి సచివాలయాన్ని తనిఖీ నిర్వహించే బాధ్యత తమకుందని గత వారంలో సోమలగూడరు సచివాలయాన్ని మాత్రమే తనిఖీచేశామని మిగిలినవి చేయలేకపోయామన్నారు. రేషన్ దుకాణాల్లో తూకాలకు తూట్లు పొడుస్తున్న విషయం తమకు సమాచారం అందలేదని ఈనెలలో రేషన్ దుకాణాలు తనిఖీలు నిర్వహించడానికి మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్‌ను పంపామన్నారు. ఆయన హాలహర్విలో 3, నాగలదిన్నెలో 2, నేను ఒకషాపును తనిఖీచేశామన్నారు. డొక్కాసీతమ్మ మధ్యాహ్నభోజన పథకాన్ని సంక్షేమ హాస్టళ్ళల్లో, ప్రభుత్వ పాఠశాలల్లో కస్తూరిబాను పరిశీలించలేదన్నారు.

## ఏసీబి వలలో.. అవినీతి తిమింగలం..!

**: భూమిని ఆన్‌లైన్లో నమోదు చేయడానికి రూ.40వేలు లంచం**

**: రెడ్‌హ్యాండ్‌గా పట్టుబడ్డ ఆర్డీఓ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్**

**జూపాడుబంగ్లా, జూలై 31 ప్రభాతవార్త :** ఏసీబి అధికారుల వలలో అవినీతి తిమింగలం చిక్కింది. నంద్యాల జిల్లా ఆత్మకూరు ఆర్‌డిఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న రమేష్ కారులో ఆత్మకూరుకు వెళ్లుతుండగా గురువారం మధ్యాహ్నం వలపన్ని జూపాడుబంగ్లాలో కారును అపి బాదితుని దగ్గర లంచంగా తీసుకున్న రూ40 వేలు స్వాధీనం చేసుకున్నారు. ఏసిబి డీఎస్పీ సోమన్న తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. కోనుగోలు చేశారు. జూపాడుబంగ్లాకు చెందిన శంకరమ్మ 80 బన్నూరు గ్రామ పొలిమేరలోని సర్వే నెంబర్ 568 ఎ లో 0.70 సెంట్లు, 568 సి లో 0.30 సెంట్ల భూమిని మేకల జమ్మన్న నుండి కొనుగోలు చేసింది. ఈ భూమికి పట్టాదారు పాసు పుస్తకాలు మంజూరు చేశారు. ఈ పొలాన్ని ఆన్‌లైన్లో నమోదు చేయాలని శంకరమ్మ జూన్ 2023 సంవత్సరంలో స్థానిక రెవెన్యూ అధికారులకు దరఖాస్తు చేసుకున్నారు. అయితే అదే సర్వే నెంబర్ 568-ఎ లో 0.50, 568 సి లో 0.77 సెంట్ల భూమిని ( మొత్తం 1.27 ఎకరాలు) చిన్న లింగన్న కోనుగోలు చేసి పట్టాదారు పాసుపుస్తకాలు పొందారు. అయితే సర్వే నివేదిక ప్రకారం లింగన్న సర్వే నెంబర్ 568 ఎ లో 0.22 సెంట్లు, 568 సి లో 0.30 సెంట్లు ,567 సి లో 0.40 సెంట్లులో మొత్తం (92 సెంట్లలలో) సాగులో ఉన్నారు. చిన్న లింగన్న మూడు సర్వే నెంబరుల్లో అనుభవంలో వుండి రెండు సర్వే నెంబర్ల నందు రిజిస్టర్ చేయించుకున్నారు. అయితే రిజిస్టర్ ప్రకారం చిన్న లింగన్న 568 ఎలో 0.50 సెంట్లు, 568 సిలో 0.40 సెంట్ల వెరసి మొత్తం 0.92 సెంట్ల భూమికి ఎటువంటి హకు ్క లేకపోయినా ఈ పొలాన్ని ఆన్‌లైన్లో నమోదు చేయించుకున్నారు. ఈ పొలాన్ని ఆన్‌లైన్లో నమోదు చేయాలని శంకరమ్మ జూన్ 2023 సంవత్సరంలో స్థానిక రెవెన్యూ అధికారులకు దరఖాస్తు చేసుకున్నారు. స్థానిక రెవెన్యూ అధికారులు విచారించి ఆర్‌డిఓ కార్యాలయానికి నివేదిక సమరి ్పంచారు. చిన్న లింగన్న పట్టాదారు కాతా నుండి విస్తీర్ణాలు తొలగించి శంకరమ్మ పేరుమీద నమోదు చేయుటకు రెవెనూ ్య 1971 సెక్షన్(5) చేరకు ఆర్ఓర్ విచారణ చేసి సదరు సర్వే నెంబర్లలోని విస్తీర్ణాల అనుభవ స్వభావం మేరకు తగ్గించుటకు ఉత్తర్వులు జారీ చేసిన యెడల అర్జీదారుని భూమిని ఆన్‌లైన్లో నమోదు చేయుటకు అవకాశం ఉంటుందని ఆర్‌డిఓ కార్యాలయానికి నివేదిక సమర్పించారు. అయితే చిన్నలింగన్న పేరు మీద వున్న భూమిని తగ్గించి శంకరమ్మ పేరును ఆన్‌లైన్లో నమోదు చేయాలని శంకరమ్మ కొడుకు ఈశ్వయ్య ఆర్‌డిఓ కార్యాలయం చుట్టూ తిరిగినప్పటికి ఫలితం లేకపోవడంతో ఏసిబి అధికారులను సంప్రందించారు. ఆర్‌డిఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న రమేష్‌తో రూ50 వేలకు ఒప్పందం కుదుర్చుకుని ఈ నెల 23 వతేదిన అడ్వాన్సుగా 10వేల రూపాయులు ఈశ్వరయ్య రమేష్‌కు ఇచ్చారు . గురువారం మధ్యాహ్నం కారులో వస్తున్న రమేష్‌కు జూపాడుబంగ్లాలోని జంగాల పెద్దన్న ఇంటి సమీపంలో కారు ఆపి మిగిలిన 40 వేల రూపాయలు ఈశ్వరయ్య అందజేశారు. అప్పటికి జూపాడుబంగ్లాలో కాపుకాస్తున్న ఏసీబి అధికారులకు ఈశ్వరయ్య సమాచారం ఇవ్వడంతో బస్టాండ్ సమీపంలో రమేష్ వెళ్లుతున్న కారును అపి అతని దగ్గర వున్న రూ.40 వేలు స్వాధీనం చేసుకుని అతనిని అదుపులోకి తీసుకున్నట్లు డిఎస్‌పి సోమన్న తెలిపారు.



## అద్దె గర్భంలో.. ఎవరున్నారో..!

- సంతాన లేమితో అక్రమదారులు.
- మహిళల సొగసు కోసం సరోగసీ..
- సృష్టి రహస్యంతో గుండెల్లో గుబులు !



**సృష్టి రహస్యం భట్ట భయాలు కావటంతో సంతానలేమితో బాధపడుతున్న దంపతుల్లో ఆందోళన నెలకొంది. భార్యలో లోపం ఉందని కొందరు, లేదు భర్త లో లోపం ఉందని మరికొందరు గుస గుస లాడు కోవటం మామూలే. ఈ నిందలు, అపనిందాలు భరించ లేక భార్య భర్తలు సంతాన లేమికి కారణాలు ఏమిటని వైద్యులను సంప్రదిస్తుంటారు . దంపతుల ఆశను, అవకాశాన్ని దృష్టిలో ఉంచుకొని వైద్యులు వ్యాపారం చేస్తున్నారు. వైద్యులను హరితో పోల్చే ప్రజలను నేడు ప్రజల ప్రాణాలతో చెలగాటం చూస్తుంటే వైద్యులు మాత్రం మాకు ధనమే ముఖ్యం అని కొన్ని సంఘటనల ద్వారా ధనపిశాచాలు అని చెప్పక తప్పదు.**

**కర్నూలు జూలై 29 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వాలు వైద్యాన్ని ప్రైవేటు పరం చేయడంతో కార్పొరేట్ హాస్పిటల్స్ ధనార్జనే ధ్యేయంగా మరణించిన వారికి సైతం వైద్యం చేసి ప్రజల ధనాన్ని పీక్కుతింటున్నారు. మరి కొన్ని ప్రైవేటు హాస్పిటల్లో వైద్య ఖర్చులు చెల్లించక పోతే శవాలను సైతం భాధితిథులకు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేసిన సంఘటనలు కోకొల్లలు. ఇటీవల కర్నూలు నందు ఒక కార్పొరేట్ ఆస్పత్రిలో కిడ్నీలో సమస్య ఉందని వెళితే పరీక్షలు నిర్వహించిన డాక్టర్లు కిడ్నీలో రాళ్ళు ఉన్నాయని తేల్చి శ్రస్త చికిత్స చేయాలన్నారు. శ్రస్త చికిత్స చేసిన డాక్టర్లు మాత్రం భాదితుడి కిడ్నీలో ఎలాంటి రాళ్ళు లేవని తేల్చేసారు .బాధిత కుటుంబ సభ్యులు ప్రైవేటు యాజమాన్యాన్ని నిలతీయడంతో భాధితునికి పరిహారం చెల్లించి పంపినట్లు సమాచారం. ఇలా చెప్పుకుంటూ పోతే కర్నూలు జిల్లాలో ప్రతి ప్రైవేటు హాస్పిటల్ లో ఇలాంటి సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి. విలువలకు తిలోదకాలిచ్చి దోపిడికి పాల్పడుతున్నారు. టెస్ట్ ట్యూబ్ సంతానం, ఇటీవల కాలంలో సరోగసి పద్ధతిలో సంతానం కలిగేందుకు భార్యా భర్తలు ఉబలాట పడుతున్నారు. సరోగసి పద్ధతిలో సంతానం పొందేందుకు అధికంగా సెలబ్రిటీలు, సినిమా యాక్టర్లు, ధనవంతులు ఆవైపు మొగ్గుతున్నారు. ఇందులో ప్రియాంకా చోప్రా, నయనతార వంటి ప్రముఖులు సరోగసీ పద్ధతిలో పిల్లలు కలిగిన పిల్లలకు తల్లి తండ్రులు కావటం విశేషం. ఇదే పద్ధతిలో అనేకులు సరోగసీ పై భార్య భర్తలు మళ్ళటం గమనార్హం సొగసు చూడతరమా అంటూ మహిళలు తమ అందాలను సంరక్షించు కునేందుకు ఈ పద్దతులను అవలంభిస్తున్నారు. డబ్బు వ్యామోహంతో అమ్మతనానికి దూరం అవుతున్నారు. అయితే కొంత మంది దంపతులు అని వార్య కారణాలతో సరోగసి వైపు మళ్లుతున్నారు . భర్త వీర్యాన్ని, భార్యా అండాన్ని తీసుకొని సరోగసి (మరో మహిళ ఆద్దె గర్భం) లో ప్రవేశ పెట్టి శిశువు జననం వరకు ఒప్పందం చేసుకుంటారు. సరోగసి మహిళ వివాహహితురాలై ఉండాలి. ఒకసారి మాత్రమే సరోగసి ప్రసవానికి అర్హురాలు. అయితే ఈ నిబంధనలును సంతాన సాఫల్య కేంద్రాలు తుంగలో తొక్కుతున్నాయి . కర్నూలు నగరం, కర్నూలు జిల్లాలో సంతాన సాఫల్య కేంద్రాలు కోకొల్లలుగా వెలుస్తున్నాయి. టెస్ట్ ట్యూబ్ సెంటర్లకు వచ్చే దంపతులకు సరోగసి కి వెళ్ళమనే సలహాలు ఇస్తున్నారు. రెఫరల్ ద్వారా వచ్చే కమీషన్లను దండు కుంటున్నారు. తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ లో పలు నగరాల్లో సృష్టి పేరిట...

• వివరాలు 2లో

## అన్నదాత సుఖీభవ కింద జిల్లాలో 2.07లక్షల మందిరైతులకు లబ్ది

**: ఆగస్టు 2న రైతులఖాతాలోకి అన్నదాత సుఖీభవ నగదు**

**నంద్యాల, జూలై 31, ప్రభాతవార్తప్రతినిధి** రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 2వ తేదిన అన్నదాతసుఖీభవపథకాన్ని ప్రారంభించడము జరుగుతోందని జిల్లా కలెక్టరు రాజకుమారి చెప్పారు. గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు అమరావతి సచివాలయం నుండి అన్నదాత సుఖీబవ పథకము అమలుపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈసందర్భముగా నంద్యాల కలెక్టరెట్ లోని వీడియో కాన్ఫరెన్సు విసీలో జిల్లా కలెక్టరురాజకుమారి జిల్లా వ్యవసాయ శాఖ అదికారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. అనంతరము కలెక్టరు మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అగస్టు 2వ తేది అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంబించడము జరుగుతుందన్నారు. ఈ పథకానికి సంబందించినంద్యాల జిల్లాలో2.07 మందిరైతులకు లబ్దిచేకూరుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతసుఖీబవ పథకము కింద మొదటి విడతలోరూ 5000 వేలు కేంద్రప్రభుత్వం పియం కిసాన్ నథకము కింద రూ 2000వేలు మొత్తంకలిపి రూ 7000 రైతుల ఖాతాల్లోజమచేయడము జరుగుతుందన్నారు. ఈపథకానికి సంబందించి రైతులనుంచి ఎటువంటి వ్యతిరేకత తలెత్తకుండా వ్యవసాయశాఖ అదికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని వివిద మండలాలో ఇంకను ఈకేవైసి పెండింగు ఉన్న రైతులందరికి వెంటేనేఈకేవైసి పైర్తి చేయించాలన్నారు. ప్రభుత్వం ఎంతోప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అన్నదాత సుఖీబవ పథకాన్నివ్యవసాయ శాఖ అదికారులు సీరియస్‌గా తీసుకుని విజయవంతము చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో వరి పంటలకు సంబందించి రైతులందరు పంటలబీమా అగస్టు 15వ తేది లోపల మీ దగ్గరలోని రైతు సేవా కేంద్రాల ద్వారా ప్రీమియం చెల్లించి పంట లబీమా చేయించుకోవాలని కోరారు.





# ఆత్మకూరు ప్రాంతంలో ప్రభుత్వ అధికారులలో వనుకుపుట్టించిన ఏసిబి దాడులు..!

**: కోట్లకు పడగలెత్తిన అధికారులపై ప్రతేక నిఘా : అవినీతి చేసే అధికారులకు సరైన గుణపాఠం చెప్పిన ఏసిబి : ఆత్మకూరు ప్రాంతంలో ప్రభుత్వ శాఖలో పనిచేసే కొందరు అధికారుల తీరు మారని వైనం : ఆదాయానికి మించిన అక్రమ ఆస్తులు కూడబెట్టుకున్న అధికారులపై ఏసిబి దాడులు జరిగేనా..!**



**ఆత్మకూరు, జూలై31, ప్రభాతవార్త :** అవినీతి చేసే అధికారులకు ఎప్పుడైనా జైలు శిక్ష తప్పదం లేదు. అవినీతి అక్రమాలకు పాల్పడుతూ ప్రభుత్వ శాఖలో విధులు నిర్వహిస్తున్న కొందరు అధికారులు నేటికి అవినీతికి పాల్పడుతునే ఉన్నారు. ప్రభుత్వ కార్యాలయాలో ఏ చిన్న పని జరగాలన ఆఫైల్ ముందుకు వెళ్లాలనా సంబందిత శాఖ అధికారులకు చేతులు తడపాల్సిందే లేదంటే ఆ ఫైల్ మరుగున పడి సంవత్సరాల తరబడి కార్యాలయాల చుట్టు తిరగాల్సిందే. ప్రస్తుతం ఎన్‌డిఏ ప్రభుత్వంలో అవినీతిని నిర్మూలించేందుకు ఏసిబి శాఖను ఏర్పాటు చేసి అవినీతి పరులలో వనుకు పుట్టించే విదంగా అధికారుల పనితీరుపై ఎప్పటికప్పుడు ప్రత్యేక టీమ్ నిఘా ఉంచిన విషయం కొందరు అధికారులకు మాత్రమే తెలుసు. ఎన్ని చట్టాలు వచ్చిన ఏ మార్పులు జరిగినా రాజకీయ అండదండలు ధనబలంతో లక్షలు ముడుపులు చెల్లించి తాము కోరినశాఖలో విధులు నిర్వహించుకుంటున్న నేపధ్యంలో ఆత్మకూరు ప్రాంతంలో కొన్ని ప్రభుత్వ శాఖలో విధులు నిర్వహిస్తున్న అధికారులు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న విషయం ఏకంగా కర్నూలు జిల్లా అధికారులు దాడులు చేసి అవినీతి పరులను పట్టుకున్నారు. రెవెన్యూశాఖలో కాకుండా ఇతర శాఖలో పనిచేసే అధికారులు ఆదాయానికి మించిన ఆస్తులు కూడబెట్టుకొని కొందరి అధికారుల తీరు అవినీతి మయంగానే కనిపిస్తుంది. ఏ ఫైల్ ముందుకు కదలాలన్న ఎంత పెద్ద రెకమెండేషన్ చేసిన మాకు ఇవ్వాల్సిన మాములు ఇస్తేనే మేము ఫైల్ కదిలిస్తామంటూ అధికారులు పట్టుపట్టి కుర్చుంటున్నారు. సమాజంలో పేదిరకంతో నలుగుతున్న నిరుపేద కుటుంబాలను ఆసరగా తీసుకోని సమస్యలు పరిష్కరించాల్సిన అధికారులు అవినీతి మయంగా చూడడంతో ఆ సమస్య తీరగా కార్యాలయాల చుట్టు తిరగలేక ప్రభుత్వ అధికారులకు తమ బాదను మొరపెట్టుకోలేక చివరకు ఆ సమస్యలను వదిలిపెట్టుకునే విదంగా విధులు నిర్వహిస్తున్న అధికారుల తీరుపై పలువురు ప్రజలు అగ్రహాం వ్యక్తం చేశారు. ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ పరిధిలో జరిగిన ఏసిబి దాడులను దృష్టిలో ఉంచుకోని కొన్ని శాఖల అధికారులకు వనుకు పుట్టడంతో కార్యాలయాలో సమయపాలన లేకుండా ఏసిబి మాట వినగానే పరుగులు తీశారు. అవినీతికి ప్రోత్సాహించిన అక్రమాలకు పాల్పడిన ఏసిబి అధికారులకు ఫిర్యాదు చేయాలని ఆశాఖ అధికారులు ప్రభుత్వ కార్యాలయం ముందు ఆ శాఖ యొక్క నెంబరులు వ్రాసిన ప్రభుత్వ శాఖలో అవినీతి చేసే అధికారులు తీరు మారడం లేదు. మేము లంచలు ఇచ్చి ఈ సీట్‌లో పోస్టింగ్ వేయించుకున్నాము. మాఅప్పు తీరాలంటే మా దగ్గర కు వచ్చే ప్రతి సమస్యను అవినీతి మయంగానే చూస్తామని కొందరు ప్రభుత్వ అధికారుల తీరు పట్టణంలో సంచలనంగా మారింది. అవినీతి రహితంగా తీర్చిదిద్దాలనే కూటమి ప్రభుత్వ ఆశయానికి అధికారులు తూట్లు పోడుస్తూ మచ్చలేని ప్రభుత్వానికి అవినీతి మరకపోస్తు అధికారులు చేస్తున్న అవినీతికి ఏసిబి అధికారులు తగు చర్యలు తీసుకుంటారా ప్రజా సమస్యల పేరుతో అవినీతి చేస్తున్న అధికారులను అలాగే కొనసాగిస్తారా అనే విషయంపై వేచి చూద్దాం.

## అద్దె గర్భంలో.. ఎవరున్నారో..!

**(మొదటి పేజీ తరువాయి ) :** సరోగసి పద్ధతిలో సంతానాన్ని ఇస్తామని చెబుతున్నమహిళా డాక్టరు మోసం బహిర్గతం కావటంతో ఆమెను అరెస్ట్ చేయడంతో సంచలన విషయాలు వెల్లడవుతున్నాయి. భార్య భర్తల వీర్యం, అండాన్ని సరోగసి లో ప్రవేశపెట్టి సంతానం కలిగిస్తున్నట్లు నమ్మించారు. చివరికి ఇవన్ని ఏమి లేకుండా ఖిసరోగసీఖితో సంతానం కలిగిందని ఆ దంపతుల కౌగిలికి ఇచ్చారు. అయితే సరోగసి లేకుండా ఎవరికో కలిగిన పసి బిడ్డను వీరికి అందజేశారు. తమకు సరోగసితో ద్వార కలిగిన సంతానమని మురిసి పోయిన జంటకు ఆ సంతోషం మూన్నాళ్ళ ముచ్చటయ్యింది. పసి పిల్లకు తల్లి, తండ్రి పోలిక లేక పోవటం, తరచు అనార్యోనికి గురి కావటంలో ఆ దంపతులకు అనుమానం రెకేత్తింది . పరీక్షలు నిర్వహించగా ఆ పసి బిడ్డకు ఖిక్యాన్సర్ అని వెల్లడి అయ్యింది. ఫ్యామిలీ హెల్త్ హిస్టరీలో ఎవరికి ఖికాన్సర్ ఖి లేక పోవటం తో అనుమానం మరింత రెట్టింపు అయ్యింది. ఇటివల ఒక తమిళ సినిమా డియన్ఏ తరహాలో నాటకీయ పరిణామాలు వెలుగు చూశాయి. ఢిల్లీలో డి.ఎన్.ఏ పరీక్షలు నిర్వహించటంతో ఆ బిడ్డ మీ బిడ్డ కాదని తేల్చి చెప్పారు. దీంతో ఆ దంపమల శోకం వర్ణనాతీతం. దాదాపు 40 లక్షల రూపాయలు వెచ్చించిన ఫలితం లేక పోగా సమాజంలో గౌరవం మర్యాద పోగొట్టుకున్నారు. ఎక్కడో ఓ మహిళ కన్న బిడ్డను తీసుక వచ్చి ఖి మీ బిడ్డ ఖి అని వీరికి అప్పగించారు. విశేషం ఏంటంటే సృష్టి టెస్ట్ ట్యూబ్ సెంటర్ నిర్వహకురాలు డా++నమ్రత ఓ మహిళ కావటం గమనార్హం వీరు ఐ.వి.యఫ్ ద్వార, సరోగసి ద్వార సంతానం కలిగి స్తామని దందా చేశారు. పోలీసుల విచారణలో ఎన్నో భయంకర, విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. వీధుల్లో బిక్ష మెత్తుకునే యాచకులకు ఆశీల వీడియోలు (పోర్న్ వీడియోలు) చూపించి వీర్యం సేకరించినట్లు వెల్లడవుతుంది. ఇలాంటి సేకరణలు ఎలాంటి అపశృతులకు దారి చూస్తాయో మరి !...

## కార్పోరేట్ విద్యరంగానికి వ్యతిరేఖంగా పోరాటం చేయాలి

**గోనెగండ్ల, జూలై 31, ప్రభాతవార్త :** కార్పోరేట్ విధ్యారంగంకు వ్యతిరేఖంగా ప్రతి విద్యార్థి పోరాటం చేయాలని ఏఐఎస్ఎఫ్ తాలుకా అధ్యక్షుడు మునిస్వామి అన్నారు.గురువారం మండల పరిధిలోని మోడల్ స్కూల్ నందు ఏఐఎస్ఎఫ్ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తమ ప్రయోజనం కోసం విద్యారంగాన్ని నాశనం చేస్తున్నాయని, విద్యార్థులకు విద్యను భోధించకుండా కాశాయివిద్యావిధానాన్ని అమలు చేస్తున్నారని వారు ఆరోపించారు. వాటిని తిప్పి కొట్టడానికి విద్యార్థులు ఎకం కావాలని కోరారు. ఈకార్యక్రమంలో అన్సూర్, భాషా, సమీర్,ఆశోక్,ప్రభాకర్ పాల్గొన్నారు.

## రైతులు ఉద్యానవన పంటల సాగుకు మొగ్గు చూపండి

**: ప్రభుత్వం ఇస్తున్న సబ్సీడిలను సద్వినియోగం చేసుకోండి**
**: ఆత్మకూరు ఉద్యావనశాఖ అధికారిణి చందన**

**ఆత్మకూరు, జూలై31, ప్రభాతవార్త :**



రైతులకు ఉద్యానశాఖ ద్వారా ఉద్యాన పంటలకు పండ్లు, కూరగాయాలకు వివిద రకాల సబ్సీడీలను అందిస్తున్నామని ఉద్యానశాఖ అధికారిని కే.చందన అన్నారు. గురువారం మండల పరిధిలోని కురుకుంద, వడ్లరామాపురం గ్రామాలలో ఉద్యాన పంటలను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సంవత్సరం నుంచి సబ్సిడి మరింత పెరిగిన కారణంగా రైతులు తప్పనిసరిగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులకి ఆయిల్ పామ్ పంట ఎంతో లాభదాయకమని తెలిపారు. రైతులకి ఉచితంగా మొక్కలని సబ్సీడిలో అందిస్తున్నామని, మొక్కలసాగుకు అంతర పంటలకు సబ్సిడిలను అందిస్తామని తెలిపారు. బోరు నీటి వస్తే కల, ఆసక్తికర రైతులందరు ఆయిల్ పామ్ పంట ద్వారా అభివృద్ధి సాదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిఈఓ ముర్తుజావలి, ఎన్‌జిఓ ప్రతినిధులు, నేచురల్ ఫామింగ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## అందుబాటులో యూరియా

**– అవసరం మేరకు యూరియా వాడాలి – ఏవో పవన్‌కుమార్**

**బండిఆత్మకూరు, జూలై 31, ప్రభాతవార్తః** మండలంలోని రైతు సేవా కేంద్రాల్లో 110 టన్నుల యూరియా 34 టన్నుల డిఏపి ఎరువులు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి పవన్‌కుమార్ తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ యూరియా కొరకు రైతులు ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదని యూరియా కావాల్సిన రైతులు రైతు సేవాకేంద్రం సందర్శించి తీసుకోవాలన్నారు. మండలంలో యూరియా కొరత లేదని వచ్చే వారంలో కోరమండల్ జిఎస్ఎఫ్సి స్పిక్స్ యూరియా వ్యాగిన్ జిల్లాకు వస్తున్నాయని తెలిపారు. ఏవరైనా మధ్యవర్తులు కృత్రిమ కొరత సృష్టిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. మండల రైతులు నానో యూరియా, నానో డిఏపీలు కూడ సద్వినియోగం చేసుకోవాలన్నారు. వరి నాట్లు వేసే సమయంలో కొసలుతుంచి సుడోమోనాస్ జీవన ఎరువులతో శుద్ధిచేసుకొని నాట్లు వేసుకోవాలని తద్వారా ఆకు ముడత, గుడ్ల సముదాయాన్ని అరికట్టవచ్చని ఏవో సూచించారు.

# దేవనకొండ ఆర్టీసీ బస్టాండులో వసతులు కరువు

**– ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు – సౌకర్యాలు కల్పించకపోతే ఆందోళనకు పూనుకుంటాం – ఏఐవైఎఫ్ నాయకులు**

**దేవనకొండ, జూలై31, ప్రభాతవార్త;**





మండలకేంద్రమైన దేవనకొండలోని ఏపీఎస్ ఆర్టీసీ బస్టాండులో వసతులు కరువయ్యాయని ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు రవికుమార్, ఎం.రామాంజనేయులు, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి కె.భాస్కర్ అన్నారు. గురువారం వారు బస్టాండును పరిశీలించారు. బస్టాండులో ప్రయాణికులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. బస్టాండులో మరుగుదొడ్లు, తాగునీటి వసతి లేవన్నారు. 44 గ్రామాల ప్రజలు వివిధ పనుల నిమిత్తం దేవనకొండకు వస్తుంటారన్నారు. ప్రజలకు కనీస సౌకర్యాలు కూడా ఆర్టీసీ అధికారులు కల్పించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు ఆర్టీసీ బస్టాండులో తాగునీరు, మరుగుదొడ్లను వినియోగంలోకి తేవాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు మహబూబ్‌బాషా, మారుతి, రఘు, రాజీవ్, మురళి, చంద్రశేఖర్, బాలాజీ, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రైతుసేవా సహకార సంఘం నతూన మంచాల చైర్మన్‌గా రామకృష్ణారెడ్డి

**– కల్లుదేవకుంట చైర్మన్‌గా రాఘమ్మ బాధ్యతల స్వీకరణ**

**మంత్రాలయం, జూలై31, ప్రభాతవార్త;**



మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రారెడ్డి ఆదేశాల మేరకు రైతుసేవా సహకార సంఘం నూతన మంచాల చైర్మన్‌గా ఎన్.రామకృష్ణారెడ్డి, కల్లుదేవకుంట చైర్మననగా రాఘమ్మ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇరువురి చైర్మన్‌లకు మరియు మంచాల సొసైటీ డైరెక్టర్లు చాపల నగేష్, డీసీ తిమ్మప్ప, కల్లుదేవకుంట సొసైటీ డైరెక్టర్లు భీమయ్య, మాలపల్లి లక్ష్మన్నలకు టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రారెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. సొసైటీ అభివృద్ధికి కృషి చేయాలని, రైతులకు సకాలంలో రుణాలు, వ్యవసాయ పరికరాలు, ఎరువులు అందేలా చూడాలని సూచించారు. తమపై నమ్మకం ఉంచి చైర్మన్‌గా ఎన్నుకున్నందుకు వారు టీడీపీ ఇన్‌చార్జికి రాఘవేంద్రరెడ్డికి, పార్టీ సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీఈఓలు తెర్నెకల్ ఖాజాహుసేన్, బావిగడ్డ వెంటకేష్, సిబ్బంది రాఘవేంద్ర, కిషోర్, యువ నాయకులు రాకేష్‌రెడ్డి, రాజారెడ్డి, ఇరు సొసైటీ సీఈఓలు, సిబ్బంది, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి విష్ణువర్ధన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, చావిడి వెంకటేష్, ఆర్.లక్ష్మయ్య, అశోక్‌రెడ్డి, ఐటీడీపీ నియోజకవర్గ అధ్యక్షుడు రామకృష్ణ, రగు, గోపాల్, వీరారెడ్డి, నరసింహ ఆచారి, డేవిడ్, శివ, రాఘప్ప, గోపాల్, మహేష్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ప్రతిరైతు ఈ పంట నమోదు చేసుకోవాలి

**– విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ సుబేతుల్లా**

**గడివేముల, జూలై31, ప్రభాతవార్త;**



ప్రతి రైతు ఈ పంట నమోదు చేసుకోవాలని విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ సుబేతుల్లా అన్నారు. గురువారం మండలంలోని గని గ్రామంలో రైతులు ఈ పంట నమోదు చేసుకోవాలని ఆమె సూచించారు. పంటల నమోదును తలారితో కలిసి చేశారు. ఈ సందర్భంగా సుబేతుల్లా మాట్లాడుతూ ప్రతిరైతు కచ్చితంగా ఈ పంట నమోదు చేసుకోవాలన్నారు. ఈ పంట నమోదు చేసుకుంటేనే పంటలబీమా, పంట నష్టపరిహారాలు, పంట మద్దతు ధర లభిస్తాయన్నారు. పంటలు సాగుచేసిన ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఉరుకుంద ఈరన్నస్వామివారిని దర్శించుకున్న మాజీ ట్రస్ట్ చైర్మన్

**– కుటుంబ సమేతంగా పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్న చెన్నబసప్ప**

**కౌతాళం, జూలై31, ప్రభాతవార్త;**



మండలంలో ప్రసిద్ధ గాంచిన ఉరుకుంద ఈరన్నస్వామి వారిని గురువారం ఉరుకుంద ఈరన్నస్వామి ఆలయ మాజీ ట్రస్ట్ చైర్మన్ చెన్నబసప్ప కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయంలో పూజలు చేసి మొక్కులు చెల్లించుకన్నారు. ఆయనకు ఆలయ అర్చకులు సాదరంగా స్వాగతం పలికి పూజలు చేయించారు. శాలువా, పూలమాలతో చెన్నబసప్పను దేవస్థాన సిబ్బంది సన్మానించారు. ఈ సందర్భంగా చెన్నబసప్ప మాట్లాడుతూ శ్రావణమాసం సందర్భంగా ఉరుకుంద ఈరన్నస్వామివారిని దర్శించుకోవడం జరిగిందన్నారు. ఆలయ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందించేందుకు తాను ముందుంటానని చెప్పారు. దేవస్థాన అధికారులు శ్రావణమాసంలో స్వామివారిని దర్శించే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు.

## వంద రోజుల్లో నీరు వదిలిన నాయకుడు సీఎం చంద్రబాబు

**– టీడీపీ జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు**

**మద్దికెర, జూలై31, ప్రభాతవార ;**



మండలంలోని కొత్తపల్లి రహదారి సమీపంలో హంద్రీవా కాలువ నుంచి అనంతపురం జిల్లా వైటి చెరువుకు గురువారం టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం హంద్రీనవా నుంచి నీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా టీడీపీ జిల్లా అధ్యక్షుడు మాట్లాడూత వంద రోజుల్లో హంద్రీనీవా పనులు చేపట్టి పూర్తి చేసి నీరు వదిలిన గొప్ప నాయకుడు, మొనగాడు సీఎం చంద్రబాబునాయుడు అని చెప్పారు. ఎమ్మెల్యేలు కేఈ శ్యాంబాబు, గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ రైతుల కోసం పనిచేయడానికి ఎల్లవేళలా కృషి చేస్తామన్నారు. ఈ నీరు ద్వాాఆ బెస్త కులస్తులకు చేపలు పెంపకానికి ఎంతో మేలు కలుగుతుందన్నారు. నాయకులు బత్తిని వెంకటరాముడు, మద్దికెర టీడీపీ కన్వీనర్ లక్ష్మీనారాయణ, చంద్రశేఖర్‌గౌడ్, రంగయ్య, పారా రాఘవేంద్ర, కొత్తపల్లి చంద్ర, రమేష్, గడ్డం రామంజి, ఐటీడీపీ సోసల్ కన్వీనర్ హుసేన్‌పీరా, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాణ్యమైన ఎరువులను అందించడమే తమ లక్ష్యం

**– సీఈవో నరసింహారావు**

**ఆళ్లగడ్డ, జూలై 31, ప్రభాతవార్తః**



రైతులకు నాణ్యమైన ఎరువులను అందించడమే తమ సంస్థ ప్రధాన లక్ష్యమని శివశక్తి గ్రూప్ అఫ్‌కంపెనీ సీఈవో నరసింహారావు తెలిపారు. గురువారం ఆళ్లగడ్డ పట్టణంలో శివశక్తి గ్రూప్ అఫ్ కంపెనీస్‌లో ఒకటైన పుస్కల్ అగ్రిటెక్ లిమిటెడ్ రిటైల్ అవుట్‌లెట్ ప్రారంభించారు.ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ శివశక్తి గ్రూప్ అఫ్ కంపెనీస్ గత 29 సంవత్సరాలుగా రైతులకు నాణ్యమైన సేంద్రియ జీవన ఎరువులు,అగ్రో కెమికల్స్ వంటి మంచిఉత్పత్తులను రైతులకు అందిస్తు రైతుల పురోగతికి, ఆర్థిక అభివృద్ధికి పాటుపడుతుందన్నారు. ఆళ్లగడ్డ ప్రాంతంలో రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు స్థానికంగా పుష్కల అగ్రిటెక్‌అవుట్‌లెట్‌ను ప్రారంభించడం జరిగిందని ఆయన తెలిపారు. అనంతరం పుష్కల్ అగ్రిటెక్ వైస్ ప్రసిడెంట్ జెఎల్ శర్మ మాట్లాడుతూ రైతులకు అధునిక వ్యవసాయ పద్ధతులపై తమ సిబ్బంది అవగాహన కల్పించి రైతులకు ఎల్లవేళల అందుబాటులోఉంటారని తెలిపారు. ఈకార్యక్రమంలో కంపెనీ ఆళ్లగడ్డ స్టోర్స్‌మేనేజర్ సురేష్ బాబు, డిప్యూటి జనరల్ మేనేజర్ రాజేష్‌కుమార్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నేపాల్ బాక్సింగ్ పోటీల విజేతకు ఘనసన్మానం

**– బంగారు పథకం సాధించిన వెల్దుర్తికి చెందిన వై.మహేష్..**

**వెల్దుర్తి, జూలై31, ప్రభాతవార్త :**



మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణానికి చెందిన వై.మద్దిలేటి కుమారుడు వై.మహేష్ ఇటీవల నేపాల్ పోఖరసిటీలో నిర్వహించిన జాతీయస్థాయి బాక్సింగ్ ఛాంపియన్ షిప్-2025 పోటీలలో విజేతగా నిలిచి బంగారు పథకాన్ని సాధించాడు.ఇతను గురువారం వెల్దుర్తి పట్టణానికి చేరుకోవడంతో కుటుంబసభ్యులు,సిపిఐ నాయకులు,ఎరుకలసంఘం నాయకులు ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా కోచ్ ఫయాజ్‌ను,విజేత మహేష్‌ను శాలువ, పూలమాలలతో సన్మానించారు. పాతబస్టాండ్‌లో ఉన్న తెలుగుతల్లి విగ్రహానికి వారు నూలమాల వేసి నివాలులు అర్పించారు. ఈ సందర్భంగా ఫయాజ్ మాట్లాడుతూ విజేత మహేష్ ఇటీవలె ఇంటర్ పూర్తి చేసుకున్నాడన్నారు. విద్యార్థి దశ నుంచి అతనికి బాక్సింగ్ పట్ల ఉన్న ఆసక్తితో శిక్షణ తీసుకున్నాడన్నారు.అంతర్జాతీయ ఛాంపియన్ షిప్‌లో 8 దేశాల బాక్సర్లు పాల్గొన్నారన్నారు. వారిలో ఇండియా నుంచి మహేష్ ఫైనల్‌కు చేరుకొని నేపాల్ బాక్సర్‌ను ఓడించారన్నారు. ఎరుకలి నాగరాజు, ఎల్లప్ప, వెంకటేశ్వర్లు, ఈరన్న, సిపిఐ మండల కార్యదర్శి టి.క్రిష్ణ, చిన్నమాదులు, శివ పాల్గొన్నారు.

## పశువైద్యాధికారులపై చర్యలు తీసుకోవాలి

**కొత్తపల్లె, జూలై 31, ప్రభాతవార్త ః** పశువైద్యాధికారులపై చర్యలు తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు లింగాల నాగరాజు డిమాండ్ చేశారు. ఆయన గురువారం నాగంపల్లి గ్రామంలో రైతులతో కలిసి మాట్లాడుతూ నాగంపల్లి, జడ్‌వారి పల్లి గ్రామాల్లో ఎద్దులు, గేదెలు మృతిచెందితే పిచ్చికాటుతో చనిపోయాయని పోస్టుమార్టం చేయకుండా ఎలా నిర్ధారిస్తాయని పశువైద్యాధికారులను ప్రశ్నించారు. ఏదైనా వైరస్‌సోకి చనిపోయి ఉంటే ఆ వైరస్ ఏరే పశువులకు వ్యాపిస్తే ఏవరు బాధ్యులని ప్రశ్నించారు. పశుభీమాపై అవగాహనకల్పించడంలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. నిర్లక్ష్యంచేస్తున్న పశువైద్యాధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## న్యూ ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తాను సన్మానించిన ఏపి ఆర్యవైశ్య యువజన సంఘం

**– ఈ కార్యక్రమానికి వెల్దుర్తికి చెందిన ఆర్యవైశ్య యువజన సంఘం నాయకులు హాజరు..**

**వెల్దుర్తి, జులై31, ప్రభాతవార్త :**



న్యూ ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తాను ఏపి ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం సన్మాన కార్యక్రమం సెక్రటేరియట్‌లో నిర్వహించారు.ఏపి ఆర్యవైశ్య యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు దూపకుంట్ల శబరిప్రసాద్,రాష్ట్ర బిజెపి యువమోర్చా అధ్యక్షులు మిట్ట వంశిల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేఖ గుప్తాను శాలువ,పూలమాలలు,బోకెలతో సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ వందల కిలోమీటర్ల ప్రయాణంతో నన్ను సన్మానించేందుకు వచ్చిన మీ అభిమానాన్ని మరువలేమన్నారు.మీకు ఏ ఇబ్బంది వచ్చిన అండగా నిలుస్తానన్నారు.ఆర్యవైశ్యులు ఇంకా యువకులు రాజకీయాల్లోకి రావాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి వచ్చిన వారందరికి ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపి ఆర్యవైశ్య యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు దూపకుంట్ల శబరిప్రసాద్,రాష్ట్ర బిజెపి యువమోర్చా అధ్యక్షులు మిట్ట వంశి, ఏపి ఆర్యవైశ్య యువజన సంఘం ప్రధానకార్యదర్శి అత్తులూరి క్రిష్ణకిరణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కండ నాగరాజేష్,అనంతపురం జిల్లా ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులు సిరిగుప్ప వెంకటేష్ జిల్లాకార్యదర్శి చాటకొండ కార్తీక్, యువజనసంఘం సభ్యులు సముద్రాల సురేష్, వేముల శేషు, చాటకొండ కార్తీక్, మాచర్ల రాజేష్, మాచర్ల శశికాంత్, కటకం సాయి సంపత్, కటకం ఆదర్శ్ ,అమ్మవారిశాల శీను,బాలాజీ,ఆయిల్స్ సత్య, తిరువీధి బాలవెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ముద్దాయిలకు నాలుగు సంవత్సరాల జైలు శిక్ష

**– తీర్పునిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన కర్నూలు ఎస్సీ, ఎస్టీ కోర్టు జడ్జి శ్రీవాసు**

**కౌతాళం రూరల్, జూలై31, ప్రభాతవార్త;**



కౌతాళం పోలీస్‌స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 95/2018 యూ/ఎస్ 509 ఆర్/డబ్ల్యూ 34 ఐపీసీ అండ్ సెక్షన్ 3(ఐ)(ఆర్),(ఎస్), 3(1) ఆఫ్ ఎస్సీ, ఎస్టీ కేసు నం.54/2019లో సత్యనారాయణ సతీష్‌కుమార్‌లపై నమోదయ్యింది. వీరిపై అప్పటి డీయస్పీ వెంకటరాముడు కేసు నమోదు చేసి కోర్టులో చార్జ్ షీట్ వేశారు. వాదోపవాదాలు విన్న కర్నూలు ఎస్సీ, ఎస్టీ కోర్టు జడ్జి శ్రీవాసు సాక్షాధారాలను పరిశీలించి గురువారం తుది తీర్పు వెలువరించారు. ఈ కేసులో పై ముద్దాయిలకు ఒక్కొక్కరికి నాలుగు సంవత్సరాల కఠిన కారాగా శిక్ష, రూ.5 వేలు జరిమానా విధించారు. స్పెసల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీహరి ఈ కేసును వాధించినట్లు పోలీసులు తెలిపారు.

## ఐఐఐటిలో సీటు సాధించిన ఆదర్శ ఆణిముత్యాలు

**రుద్రవరం, జూలై 31, ప్రభాతవార్తః** మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ఒంగోలు ఐఐఐటిలో ప్రవేశం లభించింది. 2024-25 విద్యాసంవత్సరానికి గాను పాఠశాలలో చదువుకున్న సాయి తేజ యాదవ్, మరో ఇద్దరిరికి సీట్లు రావడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపాల్ సంగేపు నాగేశ్వరరావు తెలిపారు. గురువారం ఆయన తెలిపిన వివరాల మేరకు ట్రిబుల్ ఐఐఐటిలో ప్రవేశాలకు చాల పోటీ ఉన్నప్పటికి మా ఆదర్శ ఆణిముత్యాలు ప్రతిభతో నిలబడ్డారని చెప్పారు. రుద్రవరం ఆదర్శపాఠశాల , కళాశాల విద్యార్థులైన లలిత ప్రియ, హరిత, సాయితేజ యాదవ్‌లు ట్రిబుల్‌ఐటిల్లో సాధించారన్నారు. ముఖ్యంగాప్రభుత్వ పాఠశాలల నుండి వచ్చినవిద్యార్థులు ట్రిబుల్‌ఐటిల్లో రాజీవ్‌గాంధీ విజ్ఞాన సాంకేతిక విశ్వవిద్యాలయం (ఆర్‌జియూకేటి) వారు తెలిపినట్లు తెలుస్తుంది, రుద్రవరం ఆదర్శపాఠశాల విద్యార్థులు ఇతర రంగాల్లో కూడ విజయాలు సాధించి అటు కన్నవారికి ఇటు ఆదర్శపాఠశాలకు పేరుతేవడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు.

## కులం కన్న మానవత్వం గొప్పది

**– బీరువాల బాషా**

**ఆళ్లగడ్డ, జూలై 31, ప్రభాతవార్తః**




మన మతం పాటిస్తు పరమత సహనం పాటించడమే మానవత్వమని, కులం కన్నా మానవత్వం గొప్పదని ఆళ్లగడ్డ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బీరువాల బాషా అన్నారు. గురువారం తన కార్యాలయంలో ప్రజా సంఘాలు, కుల సంఘాలు సామాజిక సంఘాల నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు డిపోకు చెందిన ఆర్టీసి డ్రైవర్ శ్రీశైలానికి డ్యూటిపై వెళ్లగా అక్కడ విధులునిర్వహిస్తున్న సెక్యూరిటి గార్డు బస్సు మైనార్టీ సోదరుడు కాబట్టి టోపీ పెట్టుకొనిఉండడం చూసి టోపీని తొలగించని హుకుం జారీచేయడం తీవ్రంగా ఖండిస్తున్నామనాన్నరు. హిందూ ముస్లీంలు బాయి బాయి లాగ ఉండే రాష్ట్రంలో యూపి పాలనను తలపించే మతోన్మాదం శక్తులు విజృంబిస్తున్నాయని అందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే ఈ ఘటనపై ముస్లీం మైనార్టీ సంఘాలు భగ్గుమంటున్నాయని కేవలం ముస్లీం మైనార్టీ వర్గాలే కాకుండా సెక్యూలర్ వాదులు సైతం ఈఘటనపై తీవ్ర అభ్యంతరాలు, అందోళన వ్యక్తం చేస్తున్నాయన్నారు. ఈకార్యక్రమంలో అఖిలభారత రజక సంఘం నాయకులు అమడాల రమణ, మాలల సంక్షేమ అభివృద్ధి సంఘం నాయకులు యేసు, ఎస్‌డిపిఐ నాయకులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో శానిటేషన్ లోపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలి - సీఈవో


**పాములపాడు రూరల్, జూలై 31, ప్రభాతవార్తః**



గ్రామాల్లో శానిటేషన్ లోపించకుండా చూసుకోవాలని జడ్పీ సీఈవో నాసర్‌రెడ్డి తెలిపారు. గురువారం పాములపాడు మండలంలోని మద్దూరు గ్రామంలో సీఈవో సందర్శించారు. వీధుల గుండా తిరిగి శుభ్రతను పరిశీలించారు. ప్రతిరోజు చెత్తను తీసుకెళ్తాతున్నారనా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. చెత్త నుండి సంపద తయారుచేయుకేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం పంచాయితీ కార్యదర్శి సచివాలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు.ప్రతిరోజు క్రమం తప్పకుండా ఇళ్ళ వద్ద నుండి చెత్తను సేకరించేవిధంగా చూడాలని త్రాగునీటిని శుద్ధి చేసి సరఫరా చేయాలన్నారు. ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల, పరిసరాల పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించాలని సూచనాలు చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీడిఓ చంద్రశేఖర్, డిప్యూటి ఎంపీడిఓ సులోచన, పంచాయితీ కార్యదర్శి నాగశేషులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జీతాలు పెంచాలని పంచాయతీ సిబ్బంది రిలే నిరాహార దీక్షలు..!

**కోడుమూరు, జులై 31, ప్రభాతవార్త ః** కోడుమూరు మేజర్ గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న సిబ్బంది జీతాలు పెంచాలని కోరుతూ గురువారం స్థానిక పాత బస్టాండులో రిలే నిరాహార దీక్షలకు దిగారు. ఈ ఆందోళన కార్యక్రమానికి సిపిఎం పార్టీ మద్దుత్తు తెలిపింది. ఈ సందర్భంగా పంచాయతీ సిబ్బంది వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై తీవ్ర స్థాయిలో ఆంధోళన వ్యక్తం చేశారు. ఏళ్ల తరపడి ఇక్కడ పనిచేస్తున్న తమకు ఇంత వరకు ఎలాంటి గుర్తింపు లేదన్నారు. అంతే గాక రోజు రోజుకి పెరుగుతున్న జనాభాకు తగ్గట్టుగా కూడా తమకు ఇవ్వాల్సిన వేతనాలను అందించడం లేదన్నారు. పట్టణంలో పరిశుభ్రతకు




తామంతా శక్తి వంచనల్లేకుండా పనులు చేస్తున్నా ఆ దిశగా తాము చేసిన కష్టాన్ని గుర్తించడం లేదన్నారు. ఇటీవల సుప్రీం కోర్టు పంచాయతీ సిబ్బందికి ప్రతి నెల 26వేల రూపాయల అందించాలని ప్రకటించినా ఆ తీర్పును రాష్ట్ర ప్రభుత్వం అమలు పర్చడం లేదన్నారు. ప్రతి రోజు పట్టణంలోని వీధులన్నీ శుభ్రం చేస్తునా న్న తమ బతుకులు మారడం లేదని, చాలి చాలని జీతాలతో తామంతా దయనీయ పరిస్థితుల్లో బతుకులు ఈడుస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలపై సాధనకై చేపట్టుతున్న ఆందోళనకు ఇప్పటికైనా జిల్లా పంచాయతీ అధికారులు స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. తాము నాలుగు రోజుల పాటు చేస్తున్న సమ్మెపై వెంటనే స్పందించక పోతే తామంతా ముక్కుమ్మడిగా నిరవదికంగా సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. పంచాయతీ సిబ్బంది చంద్ర, సంజప్ప, మునుస్వామి, రమేష్, నాగరాజు, అచ్చమ్మ, లక్ష్మీదేవి, సరోజమ్మ, నాగలక్ష్మీ, భువనేశ్వరీ, సువర్ణమ్మ, ప్రమీలు దీక్షలో కూర్చున్నారు.

## జాలవాడిలో నూతన వాల్మీకి విగ్రహావిష్కరణ హాజరైన టిడిపి వైసిపి నాయకులు

**పెద్దకడబూరు, జూలై 31, ప్రభాతవార్త :** మండల పరిధిలో జాలవాడి గ్రామంలో వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన వాల్మీకి విగ్రహ ఆవిష్కరణ గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడిపి జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి సోదరుడు శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి రామకృష్ణారెడ్డి వైసీపీ యువనే త వై ప్రదీప్ రెడ్డి హాజరై విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాల్మీకి విగ్రహావిష్కరణ చేసుకోవడం సంతోషించేదగ్గ విషయమని వాల్మీకి మహర్షి ని ఆదర్శంగా తీసుకుని ఆయన ఆశల కోసం కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బసల దొడ్డి ఈరన్న మీసేవ ఆంజనేయులు మల్లికార్జున ముక్కన్న , మునిస్వామి కమ్మగిరి వెంకన్న శీను మరియు వాల్మీకి సంఘం నాయకులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## రైతులు పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలి - ఏవో

**పాములపాడు రూరల్, జూలై 31, ప్రభాతవార్త ః** రైతులు ఖరీఫ్ సాగుచేసిన తమ పంటలను రైతుసేవా కేంద్రాల వద్ద తప్పనిసరిగా పంటలు నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి మహేశ్వర్‌రెడ్డి కోరారు. గురువారం పాములపాడు గ్రామంలో పంట నమోదు కార్యక్రమాని తనిఖీచేశారు. ఈసందర భ్ంగా రైతులకు పలు సూచనలుచేశారు. రైతులు తప్పనిసరిగా పంట నమోదుచేసుకున్నట్లయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే రాయితీలు, పథకాలు, పంట భీమా తదితర అన్ని వర్తిస్థాయని పంట నమోదుచేసుకోనట్లయితే పథకాలు వర్తించవని తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని రైతులకు సూచనలు చేశారు.



## పెరుగుతున్న లంగ్ క్యాన్సర్ బాధితులు..

**కర్నూల్ హాస్పిటల్, జూలై 31, ప్రభాతవార :** ఊపిరితిత్తుల క్యాన్సర్ రావడానికి గల కారణాలు, నివారణ చర్యలు,తీసుకునే చికిత్సలపై అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం అగష్టు 1వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా ఊపిరితిత్తుల క్యాన్సర్ దినోత్సవాన్ని నిర్వహిస్తారు. రొమ్ము, పెద్దప్రేగు మరియు ప్రోస్టేట్ క్యాన్సర్ల కంటే సంవత్సరానికి ఎక్కువ మంది ఈ క్యాన్సర్‌తో ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఐదు క్యాన్సర్ మరణాల లో ఒక మరణం ఈ ఊపిరితిత్తుల క్యాన్సర్‌తో సంభవిస్తున్నాయని నివేదికలు చెబుతున్నాయి. సంవత్సరానికి సుమారు దేశంలో 70,000 మరణాలకు ఈ ఊపిరితిత్తుల క్యాన్సర్ కారణం.నివారించగల వ్యాధి. ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు ప్రమాద కారకాలు: ధూమపానం వల్ల ఈ క్యాన్సర్ ప్రభావం మరింతగా పెరుగుతుంది. ధూమపానం చేసేవారిలో చేయనివారి కంటే ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చే ప్రమాదం 2436 రెట్లు ఎక్కువగా ఉంటుంది. సిగరె జన్యపరమైన కారణాలు, కుటుంబ చరి త్రబరువు తగ్గడం లక్షణాలు సంకేతాలు ఊపిరితిత్తుల క్యాన్సర్ సాధారణంగా దాని ప్రారంభ దశలలో సంకేతాలు మరియు లక్షణాలను కలిగించదు. నిరంతర దగ్గు, దగ్గినప్పుడు రక్తం పడడం, శ్వాస ఆడకపోవుట, ఛాతీలో నొప్పి, బరువు తగ్గిపోవడం, ఎముకల నొప్పి, తలనొప్పి, ఆకలి లేకపోవడం ఊపిరితిత్తుల క్యాన్సర్ యొక్క రెండు సాధారణ రకాలు: స్మాల్ సెల్ లంగ్ క్యాన్సర్ ఇది చిన్న కణాల ఊపిరితిత్తుల క్యాన్సర్ దాదాపుగా భారీ ధూమపానం చేసేవారిలో సంభవిస్తుంది. నాన్ స్మాల్ సెల్ క్యాన్సర్ దీనిలో వివిధ రకమైన క్యాన్సర్లు ఉంటాయి. రోగ నిర్ధారణ మరియు చికిత్స ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉన్నవారు సంవత్సరానికి ఒకసారి స్రీన్కింగ్ సిటిస్కాన్ చేయించుకోవాల్సిన అవసరం ఉంటుంది. రోగ నిర్ధారణ మరియు క్యాన్సర్ రకాన్ని గుర్తించడానికి టిష్యూ బయాప్సీ అవసరం. ధూమపాన నివారణ కోసం నికోటిన్ ఉత్పధాక స్థాపన ఉత్పత్తులు, మందులు మరియు సహాయక సమూహాలు ఉన్నాయి. ధూమపానం చేసే వారి ప్రక్కన ఉండకూడదు. కాలుష్యానికి దూరంగా ఉండండి. మీ పనిలో క్యాన్సర్ కారకాలను నివారించండి. మీ పనిలో విషపూరిత రసాయనాలకు గురికాకుండా మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి జాగ్రత్తలు తీసుకోండి.



## ఐదు సంవత్సరాలు సేవలు చేసిన సిబ్బందిని సన్మానించిన వైద్యులు

**కర్నూలు అర్బన్, జూలై 31, ప్రభాతవార :**



కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గత ఐదు సంవత్సరాలకు పైగా త్రికరణ శుద్ధిగా, అంకితభావంతో నిబద్ధతతో రోగులకు సేవలు చేసిన ఉద్యోగులను సాధారణ బదిలీలలో భాగంగా ట్రాన్స్ఫర్ అయిన పదిమందినీ కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ ఎస్. శైలెస్ కుమార్, డాక్టర్ బి. మోతిలాల్ నాయక్ మరియు సిబ్బంది ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బదిలీ అయిన రీ. సురేష్ బాబు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కడుమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, బి. అరుణకుమారి స్టాఫ్ నర్స్, జి. జ్యోతి స్టాఫ్ నర్స్ సర్వజన వైద్యశాల కర్నూల్, బి. సత్యనారాయణ ల్యాబ్ టెక్నీషియన్ ఈ .తాంద్రపాడు, బి నాగ పద్మావతి సచివాలయం ఏఎన్ఎం పాణ్యం సచివాలయాం, జి తులసి సచివాలయంతివిలీ వీకర్ సెక్షన్ కాలనీ, సి. మంజులవాణి సచివాలయం గడ్డ స్ట్రీట్, డి .మహేశ్వరి సచివాలయం అనుగొండ సచివాలయం, పి. రేష్మ బి సచివాలయం ఏఎన్ఎం ఆమడగుంట్ల సచివాలయం, బి. మల్లేశ్వరి సచివాలయం సి బెలగల్ కు బదిలీ అయ్యారని వారి సేవలను కొనియాడారు వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బి. రంగస్వామి , బి. నారాయణమ్మ , ఎన్. డి. సంపత్ కుమార్ సూపర్వైజర్, బి .మంజుల సూపర్వైజర్, ఆర్ .సత్యం సూపర్వైజర్ , ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## పాలక వర్గం అనుమతుల్లేకుండా ఇచ్చిన అనుమతులపై సభ్యుల మండి పాటు

**- వాడి వేడిగా కౌన్సిల్ సమావేశం**

**గూడూరు, జులై 31, ప్రభాతవార్త ః** గూడూరు నగర పంచాయతీలో పాలక వర్గాల అనుమతుల్లేకుండా ఇస్తున్న అనుమతులపై సభ్యులంతా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం నగర పంచాయతీ మేనేజర్ విజయలక్ష్మీ ఆధ్వర్యంలో జూలపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పట్టణంలోని కౌన్సిలర్లు గతంలో సభ్యులు సూచించిన పనులపైనే తిరిగి వాటిపై చర్చకు తీసుకురావడంపై సభ్యులంతా మండి పడ్డారు. అంతే గాక పంచాయతీ పరిధిలో సభ్యులకు ఎలాంటి సమాచారాలు ఇవ్వకుండా అడ్డదిడ్డంగా అనుమతులివ్వడంపై నగర పంచాయతీ అధికారులపై తీరును ఎండగట్టుతూ వాగ్వివాదాలకు దిగారు. ఇలాంటి వాటకి అధికారులు భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అంతే గాక పట్టణంలో పారిశుధ్ధ్య పనులపై తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. నగర పంచాయతీ రెండవ కౌన్సిలర్ లక్ష్మన్న,కౌన్సిలర్లు దస్తగిరి, కలాం, బుడ్డంగిలి, బజారి పాల్గొన్నారు.



## విద్యార్థి దశ ఎంతో పవిత్రమైంది

**- క్లస్టర్ వీసీ ఆచారయ వి వెంకట బసవరావు**

**కరూ ్నలు విద్య, జూలై 31, ప్రభాతవార్తః** విద్యార్థి దశ ఎంతో పవిత్రమైందని ఈవిషయాన్ని చదువుకునే ప్రతి విద్యార్థి తెలుసుకొని ముందుకు సాగాలన్నారు. ప్రతిష్టాత్మకమైన సిల్వర్‌సెట్ కౌన్సిలింగ్‌ను రెండవ రోజు గురువారం క్లస్టర్ యూనివర్శిటి వీసీ ఆచార్య వి వెంకట బసవరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ జి శ్రీనివాసులు ప్రారంభించారు. అనంతరం వీసీ ఆచార్య వి వెంకటబసవరావు మాట్లాడుతూ సమయం ఎంతో విలువైందని సమయాన్ని సది ్వనియోగం చేసుకొని ఉన్నత చదువులు చదివి ఉన్నతంగా స్థిరపడాలని అకాంక్షించారు. సిల్వర్ జూబ్లి కళాశాల ప్రిన్సిపాల్ డా.జి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంతో మంది మేధావులు ఈ కళాశాల నందు విద్యను అభ్యసించి ఉన్నతంగా స్థిరపడ్డారని మీరు కూడ వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. సిల్వర్‌సెట్‌లో ర్యాంకు సాధించిన విద్యార్థికి వీసీ, ప్రిన్సిపాల్ సీట్ అలాట్‌మెంట్ అర్హత పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో సిల్వర్‌జూబ్లి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బిఆర్ ప్రసాద్‌రెడ్డి, డీన్ నాగరాజుశెట్టి, అధ్యాపకులు, ఓబులేసు, రాజశేఖర్, నరేంద్రబాబు, అనుషా, బంగారు బాబు, సురేష్ అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.



## దండోర జెండా అణగారిన వర్గాలకు అండ - ఎమ్మార్పీఎస్

**చాగలమర్రి, జూలై 31, ప్రభాతవార్త ః**



30 ఏళ్లుగా సజీవంగా నిలబడి వర్గీకరణ లక్ష్యాన్ని ముద్దాడిన ఏకైక సామాజిక ఉద్యమం ఎమ్మార్పీఎస్ మాత్రమేనని ఈ 30 సంవత ్సరాల కాలంలో దండోర జెండా సమస్థ పీడిత అణగారిన వర్గాలకు అండగా నిలిచిందని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు రాబిన్‌సన్ మాదిగా, ఎమ్మెస్పీ రా ష్ట్ర అధ్యక్షులు కోలా కళ్యాణ్ మాదిలు తెలిపారు. గురువారం చాగలమర్రి పట్టణంలోని పాత ఎస్సీ కాలనీలో ఎమ్మార్ ్సఎస్ జెండాను వారు అవిష్కరించారు. వారు మాట్లాడుతూ జనాభా ప్రాతిపదిన ఎస్సీవర్గీకరణ ఎస్సీ రిజర్వేషన్లు చేయాలని మందకృష్ణ మాదిగ నేతృత్వంలో 30 ఏళ్ల రాజీలేని పోరాటం సాగించామని తెలిపారు. ఆ పోరాట ఫలితంగానే నేడు రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ చట్టం అమలులోకి వచ్చిందని దీని ద్వారా మాదిగలకు 9 శాతం రిజర్వేషన్లు దక్కాయన్నారు. ఎమ్మెస్సీ జిల్లా అధ్యక్షులు కత్తి ఓబులేసు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు శివనారాయణ మాదిగ, జిల్లా ఉపా ధ్యక్షులు వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి గణ మద్దిలేటి, ఎమ్మార్పీఎస్‌మండల నాయకులు బుజ్జి మాదిగ, ప్రకాష్, గడ్డ కిశోర్, లక్ష్మీనారాయణ, బాలన్న, భజనపల్లి నరసింహులు, రవిప్రకాష్, నారాయణ పాల్గొన్నారు.

## దాతలు సేవలను సద్వినియోగం సద్వినియోగం చేసుకోవాలి

**నందికొట్కూరు, జూలై 31, ప్రభాతవార్త :** విద్యాభివృద్ధి కొరకు దాతలు చేసు సేవలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని నంద్యాల జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సుధాకర్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని కోట ప్రాథమిక పాఠశాలలో జరిగిన పదవి విరమణ కార్యక్రమంలో కర్నూలు పట్టణానికి చెందిన సివిల్ ఇంజనీర్ శివగోపాల్‌గౌడ్ తన వంతు సహాయంగా వడ్డెమాను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ.15 వేలు చెక్కును గణిత ఉపాధ్యాయుడు డి.ఈశ్వరయ్యకు అందజేశారు. ఈ సంధర్భంగా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మాట్లాడుతు బాలికలు కుట్టు, అల్లికలు, ఎంబ్రాయిడర్ మొదలకు వాటిని నేర్చుకొనుటకు కుట్టు మిషన్ మెటీరియల్ అందజేయడం హార్షణీయమని విద్యార్థినీలు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కర్నూలు విద్యాశాఖ సూపరిన్‌డెంట్ కోటేష్, ఉపాధ్యాయులు బీసన్న, జే.ఎన్.శర్మ పాల్గొన్నారు.



## స్మార్ట్ మీటర్లు బిగించరాదు..!

**ఆస్పరి, జూలై 31, ప్రభాతవార్త :** రైతులకు శాపంగా మారుతున్న విధ్యుత్ స్మార్ట్‌ను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బిగించరాదని వెంటనే నిలుపుదల చేయాలని సిపిఎం మండల కార్యదర్శి బాలకృష్ణ, సహాయ కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో వామపక్షాలు, ప్రజా సంఘాల ఐక్యవేదిక రౌండ్ టేబుల్ సమావేశం నిర్వ హించారు. నాయకులు మాట్లాడుతు కూటమి ప్రభుత్వం విధ్యుత్ చార్జీలు తగ్గిస్తామని అధికారంలోకి వచ్చి సంవత్సర కాలంలో రూ.15,485 కోట్లు సర్దుబాటు చార్జీల రూపంలో ప్రజలపై భారం వేసిందన్నారు. గతంలో వైసిపి ప్రభుత్వం రైతుల పంపుసెట్లకు మీటర్లు పెట్టడానికి ప్రయత్నిస్తే రైతులు ఎదురు తిరగమన్నారు. ఆగష్టు 5వ తేదీ ఆస్పరి మండల కేంద్రంలో విధ్యుత్ ఏఈ కార్యాలయం వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో జరిగే ధర్నాలో ప్రజలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపు నిచ్చారు. సిఐటియు మండల కార్యదర్శి రామాంజనేయులు, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మసాలరవి, రజక సంఘం మండల కార్యదర్శి తరుణ్, రైతు సంఘం నాయకులు చిన్న మల్లేష్ పాల్గొన్నారు.




## ప్రతి ఉద్యోగికి పదవివీరమణ తప్పనిసరి

**: ఉపాధ్యాయ బృందం**

**రుద్రవరం, జూలై 31, ప్రభాతవార్తః**




ప్రభుత్వ శాఖల్లో విధులునిర్వహిస్తున్న ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సర్వసాధారణమని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ అన్నారు. రుద్రవరం ఉన్నత పాఠశాలలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లెక్కల మాస్టర్‌గా విధులునిర్వహిస్తున్న జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహిత సోమగౌని వెంకటరమణ గురువారం పదవి విరమణ చెందారు. పాఠశాలలో సన్మాన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించి ప్రధానోపాధ్యాయుడు వెంకరటమణ అధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం రాష్ట్ర జిల్లా జిల్లా నయోజకవర్గ పిఆర్టీయు నాయకులు, ఉపాధ్యాయులు కుటుంబ సభ్యులు బంధు మిత్రులు శాలువలతో పూలమాలలతో ఘనంగా సన్మాంచి బోకేలను అందించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ లెక్కల మాస్టర్‌గా వందలాది మంది విద్యార్థులను తీర్చిదిద్ది నేడు ఎంతోమంది విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లడానికి కృషిచేసినందుకు ప్రభుత్వం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికచేసి అవార్డు అందించడం జరిగిందన్నారు. మిగిలిన జీవితాన్ని భార్య పిల్లలతో సుఖసంతోషాలతో ఆరోగ్యంగా ప్రశాంతంగా జీవించాలని మనఃస్ఫూర్తిగా కోరారు. కెజిబివి పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మీదేవి, పెద్దకంబలూరు జిల్లా పరిషత్‌పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతయ్య పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల పట్ల అమర్యాదగా ప్రవర్తించిన ల్యాబ్ టెక్నిషియన్‌పై చర్యలు తీసుకోవాలి

**వెలుగోడు, జూలై 31, ప్రభాతవార్త:** వెలుగోడు పట్టణ సి హెచ్ సిలో ల్యాబ్ టెక్నీషియన్‌గా విధులు నిర్వహిస్తున్న ఆగస్టిన్ రత్నరాజు రక్త పరీక్షల కోసం వచ్చిన బోయరేవుల ఆశా వర్కర్ మేరీ పట్ల అనుచిత వ్యాఖ్యాలు చేసి దురుసు ప్రవర్తనతో కించపరిచిన సంఘటన బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది.మేరీ ఆశా వర్కర్‌గా 18 ఏళ్ళుగా వెలుగోడు ప్రభుత్వ వైద్యశాల పరిధిలో విధులు నిర్వహిస్తున్నది. బుధవారం మేరీ సాధారణ పేషెంట్ లాగా ఓపి తీసుకొని డ్యూటీ డాక్టర్ దగ్గ చూపించుకొనిడాక్టర్ రాసిన రక్త పరీక్షల కోసం ల్యాబ్‌లోకి వెళ్ళి టెక్నీషియన్‌కు రక్తం ఇచ్చారు. రిపోర్టు కోసం తాను తన భర్తతో కలిసి గంటల తరబడి వేచి ఉన్న రిపోర్టు ఇవ్వలేదని, రిపోర్టు ఇవ్వమని అడుగగా తనను నానా రకాలుగా దుర్భషలాడి అసభ్యంగా ప్రవర్తించాడని ఆమె ఆరోపించారు. ఈ విషయాన్ని తమ యూనియన్ నాయకులకు తెలిపానని, ఈ విషయాన్ని డిఎంహెచ్ఓకి ఫిర్యాదు చేశానని ఆమె తెలిపారు. గురువారం సిఐటియు మండల అధ్యక్షుడు నాగమోహన్, మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్‌రఫీ ఆధ్వర్యంలో డీడీఓ సులోచనకు వినతి పత్రం ఇచ్చి అసభ్యంగా ప్రవర్తించిన ల్యాబ్‌టెక్నిషియన్‌ను వెంటనే విధుల నుండి తొగించాలని డిమాండ్ చేశారు. దీనిపై డీడీఓ స్పంధించి ల్యాబ్‌టెక్నిషియన్ వేరో చోట విధులు అప్పగిస్తామని తెలిపారు. అలాగే అతనిచే ఆశా వర్కర్ మేరీకి క్షమాపణ చెప్పించడంతో సమస్య సద్దుమణిగింది.



## వసతిగృహ విద్యార్థుల భవనాన్ని తనిఖీ చేసిన ఏఎస్‌డబ్ల్యూఓ బాబు

**- కష్టపడి కాకుండా ఇష్టంతో చదివి బంగారు భవిష్యత్‌ను చేరుకోవాలి - ఏఎస్‌డబ్ల్యూఓ బాబు**

**ఆదోనిలీగల్, జూలై31, ప్రభాతవార్త ;**



సాంఘిక సంక్షేమ ప్రభుత్వ కళాశాల బాలుర వసతిగృహాన్ని గురువారం డివిజన్ అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారి కెగారు బాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉదయం విద్యార్థుల టిఫిన్ కార్యక్రమాన్ని పరిశీలించి అక్కడనే విద్యార్థులతో పాటు టిఫిన్ చేశారు. హాస్టల్ వార్డెన్ ఎం.నాగమద్దయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఏఎస్‌డబ్లూ ఓ బాబు మాట్లాడారు. పేదరికంలో ఎస్సీ విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుందన్నారు. క్రమశిక్షనతో విద్యార్థులు కష్టపడి చదువుకుని తమను నమ్ముకున్న తల్లిదండ్రుల ఆశయాలను తు.చ. తప్పకుండా తీర్చాలన్నారు. ప్రతిరోజూ ప్రభుత్వ నిబంధనల ప్రకారమే మెనూ చార్ట్‌ను అమలు చేయాలని వార్డెన్‌కు సూచించారు. నీటివసతి, నిత్యావసర మరుగుదొడ్లను పరిశీలించారు. ఏలోటు లేకుండా విద్యార్థులకు అన్ని సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. వసతిగృహంలోని సౌకర్యాలను చూసి ఏఎస్‌డబ్ల్యూఓ హర్షం వ్యక్తం చేశారు. ఇంటర్, డిగ్రీ చదువుత్తున్న విద్యార్థులకు చదువు పట్ల తగిన సూచనలు, సలహాలు తెలియజేశరు. ఈయన వెంట నంబర్ 1 ఎస్సీ హాస్టల్ వార్డెన్ సిద్ధప్ప, హాస్టల్ సిబ్బంది ఉన్నారు.

## శ్రీగిరిలో సాంస్కృతిక కార్యక్రమాలు

**శ్రీశైలంప్రాజెక్టు, జూన్31, ప్రభాతవార్త :** శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా(నిత్య కళారాధన కార్యక్రమంలో బాగంగా)గురువారంనాడు ఎన్.వరలక్ష్మి కళ్యాణి,తెనాలి వారిచే భక్తిరంజిని కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. కాగా ఆలయ దక్షిణ మాడవీదిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సాయంకాలం నుండిఈ శభభక్తిరంజిని కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శరణు గజముఖ,శ్రీశైల శివమయం, లింగాష్టకం, బిల్వాష్టకం, శివతాండవస్తోత్రం, కాలభైరవాష్టకం మరియు పలు కీర్తనలను నేరేళ్ల వరలక్ష్మి కళ్యాణీ నాగమణీ, అనురాధ, తదితరలు ఆలాపించారు. అదే విధంగా మీనాక్షీ నృత్యాలయం ఆర్ట్స్ అకాడమీ, నెల్లూరు వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వినాయకస్తుతి, శివతాండవస్తోత్రం, నమశ్శివాయ, అయిగిరినందిని తదితర గీతాలకు మీనాక్షీ, వసుదర , శ్రావ్య, వైష్ణవి, అఖిల, నిత్య తదితరులు నృత్యప్రదర్శన చేసారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజు హరికథ, బుర్రకథ, సం ప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తి రంజిని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాదన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.




## నానో ఎరువుల వాడకం వలన నేలకు శ్రేయస్కరం

**వెలుగోడు, జూలై 31, ప్రభాతవార్త :**




మండల కేంద్రమైన వెలుగోడు గ్రామంలో పొలం పిలుస్తోంది మరియు రైతు శిక్షణ కార్యక్రమం ఏడిఏ సరళమ్మ, ఎవో స్వాతి, అగ్రికల్చర్ ఆఫీసర్ హేమసుందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులు మాట్లాడుతు నానో యూరియా మరియు డిఏపిలు సాధారణ యేరియా డిఏపిల కంటే ఎంతగా పనిచేస్తాయో వివరించారు. నానో ఎరువులు వాడకం వలన చాల ప్రయోజనకరంగా ఉంటుందని, దీని వలన అన్న పోషకాలు స్ప్రే ద్వారా మొక్క మాత్రమే పీల్చుకుంటుందని కాబట్టి ఫర్టిలైజర్స్ కంటే ఎక్కువ ఖచ్చితత్వంతో పని చేస్తాయని తెలిపారు. నానో ఎరువులను పంట పూతదశకు వచ్చే ముందు వరకు వాడ వచ్చునని తెలిపారు. నానో ఎరువులు మండలంలో అందుబాటులో ఉన్నాయని రైతులు కొత్త టెక్నాలజీని ఉపయోగించుకోవాలని వారు వివరించారు.

## సువర్ణల సునీయం సేవలు మరువలేనివి..!

**: పదవీ విరమణ పొందిన మండల విద్యాధికారిణికి ఘన సన్మానం**

**పెద్దకడబూరు, జూలై 31, ప్రభాతవార్త :** పెద్దకడూరు మండల విద్యాధికారిణిగా సువర్ణ ల సునియం సేవలు మరువలేమని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి ఎంపీపీ శ్రీవిద్య మాజీ ఎంపీపీ శశిరేఖ వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిలు అన్నారు గురువారం స్థానిక రైన్బో పాఠశాల నందు ఐక్య ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో పదవి విరమణ పొందిన మండల విద్యాధికారిని సువర్ణాల సునియం ను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి 2 రామ్మూర్తి అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమానికి టిడిపి వైసిపి నాయకులు ఆయా మండలాల ఎంఈఓ లు అయా పాఠశాలల హెచ్ఎంలు ఉపాధ్యాయులు హాజరయ్యారు ఎంఈఓ దంపతులను శాలువా పూలమాలతో సన్మానించి నూతన దుస్తులను మెమొంటోలను అందించి అభినందించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎంఈఓ సువర్ణ నిస్వార్ధంగా ఉపాధ్యాయుల అందరిని కలుపుకొని మండల విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేశారని గత నాలుగేళ్ల కాలంలో ప్రతి పాఠశాలను విజిట్ చేస్తూ పాఠశాలలకు సకాలంలో ఉపాధ్యాయులు హాజరయ్యేలా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు దుస్తులు, మధ్యాహ్న భోజనం నీటి వసతి తదితరు వాటిపై ఎంతో కృషి చేశారన్నారు ఆమె సేవలు మండలంలో ఎప్పటికీ గుర్తుండి పోతాయని కొనియాడారు పదవి విరమణ పొందిన తర్వాత కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరారు తనను ఇంత పెద్ద ఎత్తున సన్మానించిన అందరికీ ఎంఈఓ కృతజ్ఞతలు తెలిపారు



## ధర్నాను జయప్రదం చేయండి -ఎస్టీయు

**చాగలమర్రి, జూలై31, ప్రభాతవార్తః** విద్యారంగ, ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలపై ఆగష్టు 2న కలెక్టరేట్ వద్ద ఫ్యాప్టో ఆధ్వర్యంలో చేపట్టనున్న ధర్నాను జయప్రదం చేయాలని ఎస్టీయు మండలశాఖ అధ్యక్షులు పిలుపునిచ్చారు. స్థానిక ఎస్టీయు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ బదిలీ ఉపాధ్యాయులకు వేతనాలు, ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్ల పిఆర్సీ, ఐఆర్‌డిఏ, సరెండర్ లీవ్ తదితర సమస్యలపై ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు ఈధర్నాలో జిల్లాలోని ఉద్యోగ, ఉపాధ్యాయులు పెన్షనర్లు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# నేడు జిల్లాకు 3500మెట్రిక్ టన్నుల యూరియా రాక..

: ప్రతిరైతు ఈపంట, పంటభీమా నమోదు చేసుకోవాలి

: ప్యాపిలి, డోన్ కొలిమిగుండ్ల మండలాలో.. వాటర్ షెడ్డు ప్రోగ్రాంకు కార్యాచరణ

: ఆయకట్టు అబివృద్దికి ఆర్ఆర్ఆర్ కింద రిపేర్‌కు 91పనులకు రూ 1.38కోట్ల నిదులు



**నంద్యాల,జూలై 31,ప్రభాతవార్తప్రతినిధి**

ఆగస్టు 1 న అంటే నేడు నంద్యాల జిల్లాకు 3500 మెప్రటిక్ టన్నుల యూరియా రాన్నున్నట్లు జిల్లా కలెక్టరు రాజకుమారి చెప్పారు. గురువారంయు కలెక్టరేట్‌లోని తనచాంబరులో వివిద అంశాలపై అయా శాఖల అదికారులతో కలెక్టరు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్బముగా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాకు అగస్టు 1న వచ్చే యూరియాను అవసరమైన ప్రాంతాల్లో రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. ఇవేకాక ఇప్పటికే జిల్లాఓ అదనముగా మరొక 1100మెట్రిక్ టన్నుల యూరియులభ్యత ఉందన్నారు. యూరియాను అవసరమైన మేరకేరైతులు వినియోగించాలని ఈ విషయాన్ని విస్తృతంగా వ్యాప్తి చేయాలని వ్యవసాయ అదికారులకు కలెక్టరు అదేశాలు జారీ చేశారు.అదేవిదముగా జిల్లాలో చేపట్టిన ఈ పంటను నమోదును పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ప్రతి రైతుఈ పంట నమోదుతో పాటు పంటల బీమా కూడా చేసుకోవాలని చెప్పారు. భూగర్బ జలాలు అడుగంటిన ప్యాపిలా, డోన్ కొలిమిగుండ్లలో నీటి సంరక్షణ చర్యలు విస్తృతం చేయాలన్నారు. గత జూన్ మాసములో ఏర్పడిన వర్షాబావ వల్ల ప్యాపిలి,డోన్ కొలిమిగుండ్ల మూడు మండలాల్లో భూగర్బ జలాలు చాతా లోతుకువెళ్లాయన్నారు. ఇందులో ప్యాపిలిలో24.23మీటర్లు డోన్‌లో 23.46 మీటర్లు,కొలిమిగుండ్లఓ 26.67మీటర్ల లోతుకు భూగర్బ జలాలు అందుగంటి నట్లు కలెక్టరు చెప్పారు. సదురు మూడు మండలాల్లో నీటి నిర్వహణ పద్దతిని అబివృద్ది చేయాలన్నారు. ఈ సందర్బముగా చేపట్టవలసిన నీటా సంరక్షణ చర్యలపై అదికారులతో కలెక్టరు చర్చించారు. నీటి సంరక్షణ విషయమై ప్రజలల్లో కూడా అవగాహణ పెంచాలన్నారు.జిల్లాలో భూగర్బ జలాలు లభ్యతను దృష్టిలో ఉంచుకుని 16మండలాల్లో మైక్రో వాటర్ షెడ్డు ప్రోగ్రాంలకొరకు 18ప్రాజెక్టుల ద్వారా అబివృద్ధిచేయడానికి చర్యలు చేపట్టడము జరుగుతుందన్నారు. జలవనరుల శాఖ డ్వామా వాటర్‌షెడు టీం, గ్రౌండు వాటర్,నాబార్డు శాఖాల అదికారులు సమన్వయంగా చర్చించి తగిన ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా అయకట్టు అబివృద్దికి అర్అర్అర్ (రిపేరు,రేనోవేషన్ అండ్ రెస్టోరేషన్) కింద రూ 1.38కోట్లతో ప్రతిపాదించిన 91 పనులతో ప్రణాళిక రూపొదించామన్నారు.సదరు ప్రతిపాదనలు సాంకేతికంగా పరిపాలనపరమైన అమోదము పొంది నిదులు మంజూరైన పిదప ప్రణాళిక బద్దంగా పనులను చేపట్టాలని జలవనరుల శాఖ అదికారులను అదేశించారు.

## రోడ్డు మీద గాయాలతో పడి ఉన్న వ్యక్తిని చూసి ఆసుపత్రికి తరలించిన మంత్రి బిసి

: రోడ్డు ప్రమాదములో గాయపడ్డి వ్యక్తి కోసం కాన్యాయ్ ఆపిన మంత్రి

: ఆసుపత్రికి తరలించి అళ్లగడ్డకు పోన్ చేసిన మంత్రి



**నంద్యాల, జూలై 31,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర మంత్రి అంటే ఒక హోదా కాన్యాయ్ ,భద్రతాపరము లాంటవి ఎన్నో ఉంటాయి. మంత్రి అంటే సహజంగా ఎంతో బిజీ బిజీగా వెళ్లుతుంటారు. దానికి తోడు రాష్ట్రంలోఉన్న మంత్రుల్లో ఒక ప్రత్యేమైన స్థానం ఉన్న మంత్రి బిసి జనార్దనరెడ్డి అలాంటి మంత్రి రోడ్డు మీద గాయాలతో పడి ఉన్న వ్యక్తిని చూసి కాన్యాయ్ అపి అతనికి వద్దకు చేరుకుని అటోను రప్పించి అసుపత్రికి తరలించిన వైనం గురువారం దొర్నిపాడులో చోటు చేసుకుంది.

## ఎం.ఎల్.ఏ బాలకృష్ణను ను మర్యాద పూర్వకంగా కలిసిన ఎంపీ బస్తిపాటి



**కర్నూలు జులై 31 ప్రభాత వార్త ప్రతినిధి:** ఢిల్లీ పర్యటనకు వచ్చిన సినీ నటుడు హిందూపురం ఎం.ఎల్.ఏ నందమూరి బాలకృష్ణను కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మర్యాదపూర్వకంగా కలిశారు... పార్లమెంట్ వర్షాకాల సమావేశాలలో పాల్గొంటున్న ఎంపీ, పార్లమెంట్ కు వచ్చిన బాలకృష్ణ ను కలిసి మాట్లాడారు.. ఈ సందర్భంగా ఇటీవల పద్మభూషన్ అవార్డు అందుకున్న ఆయన కు శుభాకాంక్షలు తెలిపారు...అనంతరం తాజా రాజకీయాల పై చర్చించారు..

## ఘనంగా గంజహళ్లి బడేసాహెబ్ పెద్ద ఉరుసు



**గోనెగండ్ల,జూలై,31,ప్రభాతవార్త :**

మండల పరిధిలోని గంజహళ్లి గ్రామంలో వెలసిన మహాత్మ బడేసాహెబ్ స్వామి వారి పెద్ద ఉరుసు మహోత్సవం గురువారం ఘనంగా జరిగింది. ఉదయం నుంచి దర్గా ఫీఠాధిపతులు స్వామి వారి గంధంతో మేళతాళలతో ఉరేగింపుగా దర్గాను చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.స్వామి వారి జీవసమాధికి భక్తితో గంధం పట్టించారు.సమాధిని పూలతో అలంకరించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఫీఠాధిపతుల ఇంటి నుంచి గంధంను దర్గాకు తీసుకువెలుతున్న మార్గంలో భక్తులు ఫీఠాధిపతులను ప్రత్యేకంగా పూలు,జలం,అత్తరుతో పూజించారు.స్వామివారి ఉరుసు సందర్భంగా పలు ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

## మహిళల రక్షణకు పార్లమెంటులో కఠిన చట్టం తేవాలి

: మహిళలను అసభ్య,అనుచిత వాఖ్యలు చేసినా.. కఠిన చర్యలు తీసుకోవాలి : యంపి

**నంద్యాల, జూలై 31,ప్రభాతవార్తప్రతినిధి**

మహిళలను అవమానించిన అసభ్య అనుచిత వాఖ్యలు చేసిన దౌర్జన్యము చేసిన వారి నుండి మహిళలకు రక్షణ కల్పించేందుకు పార్లమెంటులో ప్రత్యేక చట్టం తీసుకుని వచ్చి శిక్షించాలని నంద్యాల పార్లమెంటు సభ్యురాలు,టిడిపి డిప్యూటి ఫోర్ల లీడరు బైరెడ్డి శబరి లోక్ సభలో కోరారు.లోక్ సభలో అమె మాట్లాడుతూ టిడిపి శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపై మాజీ యంయల్ఎ చేసిన దుర్మార్గపు వాఖ్యల గురించి ఎపిలో అదికార పార్టి మహిళా 'ప్రజాప్రతినిదిపై వైసిపి నాయకులు చేస్తున్న అసభ్య అనుచిత పదజాలంపై లోక్ సభలో జిరో అవర్‌లో అమె మాట్లాడారు. స్త్రీలపై దౌర్జన్యము ఇక సహించేది లేదని న్యాయం తణమే జరుగాలని యంపి డాక్టరు శబరి పార్లమెంటు దృష్టి తెచ్చారు. ప్రదాన మంత్రి నరేంద్రమోడీ ఎపి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడులు మహిళలను గౌరవిస్తూ అనేక అబివృద్ది కార్యక్రమాల్లో బాగస్వామ్య కల్పిస్తు ప్రోత్సహిస్తు 33శాతము రిజర్వేషన్ అమలు చేస్తూ చట్టసభల్లోమహిళలను బాగస్వాములను చేస్తున్నారని అయితే మహిళలకు రక్షణగా పార్లమెంటు ద్వారా కఠిన చట్టం తెచ్చి మహిళలను కించపరచిన దౌర్జన్యము చేసిన వారికి వెంటనే కఠిన శిక్ష పడేలా చూడాలని కోరారు.మొదటిగా జన్మనిచ్చింది కూడా మహిళ అనే మరువరాదని పురుషులను కోరారు. ఏరంగాల్లో మహిళలుచతక్కువ కదాని మానసికంగా మహిళలు బలవంతులని దేశ ప్రగతిలో మహిళల పాత్ర ఎంతో గొప్పదన్నారు. అలాగే నంద్యాల జిల్లాఓ రైల్వే సమస్యలను పరిస్కరించాలని కోరారు.రైల్వే ప్రయానికుల సౌకర్యము కోసం మెరుగైన కనెక్టివిటి, మౌళిక సదుపాయాలు అబివృద్ధి వంటి అంవాలు రైల్వే మంత్రి దృష్టికి తెచ్చారు.



## టీడీపీ సుపారిపాలనలో ఇంటింటికి రెట్టింపు సంక్షేమం

: వై.నాగేశ్వరరావు యాదవ్, డీసీఎంస్ చైర్మన్



**కర్నూల్ హాస్పిటల్ జూలై 31 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం స్థానిక టిడిపి ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి ఆధ్వర్యంలో కర్నూల్ లోని 31 వార్డ్ టీడీపీ నాయకులతో కలిసి వై. నాగేశ్వరరావు యాదవ్ ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను అందజేసి తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అన్ని మీకు అందుతున్నాయా లేదా, ఏదైనా సమస్య ఉందా అని తెలుసుకొని వారి సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులతో చర్చించడం జరిగింది. కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాదిలో ఏ ఏ పథకాలు ప్రవేశపెట్టిందో వివరించడం జరిగింది.

## నేడు బాలల హక్కుల పరిరక్షన సభ్యులు బి.పద్మావతి నంద్యాలకు రాక


**నంద్యాల,జూలై 31,ప్రభాతవార్తప్రతినిధి**

అంధ్రప్రదేవ్ రాష్ట్ర బాలల హక్కు పరిరక్షణ కమీషను సభ్యులు బి.పద్మావతి నేడు నంద్యాల జిల్లా వస్తున్నట్లు స్త్రీశిశుసంక్షేమ శాఖ పిడి వి.లీలావతి చెప్పారు. ఈ మేరకు అగస్టు 1 నఅంటే నేటి మధ్యహ్నము రెండుగంటలకు కలెక్టరేట్‌లోని పిజిఅర్‌యస్ హాల్లో బాలల హక్కులు బాల్యవివాహాలపై గిరిజన ,బసి, సాంఘిక సంక్షేమ వసతి గృహా అదికారులు సిడిపిఓలు, డిసిపిఓ డిసిపియూ సిబ్బంది వన్‌స్టాప్ సెంటరు సిబ్బందితో సమీక్ష సమావేశము నిర్వహిస్తారనిఅమె చెప్పారు.

## సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మించి మండలానికి నీరు అంధిస్తాం

– కూటమి ప్రభుత్వం తోనే సాధ్యం

**ఆస్పరి,జూలై 31,ప్రభాతవార్త:**



జోహారాపురం గ్రామంలో 50 ఎకరాలలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మించి ఆస్పరి మండలానికి త్రాగునీరు అందిస్తామని అలూరు టిడిపి ఇన్‌చార్జ్ వీరభద్రగౌడ్ అన్నారు. గురువారం సాయంత్రం మండల కేంద్రమైన ఆస్పరిలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. టిడిపి మండల నాయకులు పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి గజమాలతో సత్కరించి ఆయనకు ఘనస్వాగతం పలికారు. చౌరస్తాలో డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు గత వైకాపా పాలనలో అంతా అరాచకం ధౌర్జాన్యాలు జరిగాయన్నారు. ముఖ్యమంత్రి ఆరా చంద్రబాబునాయుడు ఏడాదిలో ఎన్నో సంక్షేమ పథకాలు వేల కోట్ల అభివృద్ధికి నిధులు తీసుకువచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. ఆస్పరి మండలంలో త్రాగునీటి సమస్యను పరిష్కారించాలని ఎమ్మెల్యే విరుపాక్షి వచ్చి ఇదే అంబేద్కర్ సర్కిల్‌లో నిరసన చేపట్టడం మంచిది కాదన్నారు. ఆలూరు ప్రజలు ఎమ్మెల్యేగా నిన్ను గెలిపించింది రోడ్లపై ధర్నాలు, నిరసనలు చేయడానికి కాదని అసెంబ్లీలో పోరాటం చేసి నిధులు సాధించాలన్నారు. సి.ఎం.చంద్రబాబునాయుడు, ఐటిశాఖ మంత్రి లోకేష్ ఆశీస్సులతో ఆలూరు నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లవేళలా పాటుపడుతానని కార్యకర్తలే నాబలమని, వారికి అందుబాటులో ఉండి సమన్వయంతో ముందుకు వెళ్ళి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం ఇంటింటికి వెళ్ళి కరపత్రాలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బిజేపి తాలుకా ఇన్‌చర్జీ దుమ్ము వెంకటరాముడు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి శేషాద్రినాయుడు, మాజీ ఎంపిటిసి బత్తిన జగన్మోన్‌బాబు, సాగునీటి సంఘం చైర్మన్ బసవరాజు, మాజీ చైర్మన్ మల్లికార్జున, ఆలూరు మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ శాలిసాహెబ్, మాజీ ఎంపిటిసి ఎల్లప్ప, సీనియర్ నాయకులలు రామలింగప్ప, సంజప్ప, మధు, ఎంపిటిసి రహితుల్లా, సాయిబాబా, ముత్యాలరెడ్డి, మానందిస్వామి, రవిరెడ్డి,యూత్ నాయకులు సతీష్‌కుమార్, మేకల రంగనాథ్, మారేష్, యుగంధర్, రాజ్‌కుమార్, ఈరన్న, వెంకటేష్, అంగడి వీరేష్, ప్రభాకర్, జనసేన మండల కన్వీనర్ వీరేష్ బిజేపి నాయకురాలు కాశమ్మ, వివిధ గ్రామాల బూత్ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీఎస్టీ కాలనీలో ప్రజల వద్దకే అధికారుల పాలన

: సివిల్ రైట్స్‌డే సందర్బంగా పలు సమస్యలపై ప్రజలతో ముఖా ముఖి



**ఆత్మకూరు,జూలై31,ప్రభాతవార్త:** ప్రతి నెల చివరి రోజున ఎస్సీఎస్టీ కాలనీలలో ప్రజల వద్దకు అధికారుల పాలన కొనసాగుతుందని ఆత్మకూరు అర్బన్ సిఐ డి.రాము అన్నారు. గురువారం పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో ప్రభుత్వ స్కూలు ముందు సివిల్ రైట్స్‌డే సందర్బంగా ప్రజల నుంచి పలు సమస్యలపై ముఖాముఖిగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డిప్యూటి తహశీల్దార్ మనోహార్, సోషల్ వెల్ఫేర్ బాలికల వసతి గృహం వార్డెన్ సుధారాణి, అర్బన్ సిఐ రాము మాట్లాడుతూ కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎస్సీఎస్టీలు తమ దృష్టికి తీసుకోని వస్తే ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరించే విదంగా చేస్తామన్నారు. కాలనీలో డ్రైనేజి కాల్వలు, సీసీరోడ్లు, విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి ప్రజలు తీసుకోని వచ్చారు. ఆ సమస్యలను తక్షణమే పరిష్కార మార్గంచేస్తామని భరోసా కల్పించారు. కాలనీలో బార్యభర్తలు చిన్న తగదాలు పడుతూ మద్యం సేవించి మహిళలను ఇబ్బందులు పెట్టిన కుల వివక్షతన చూపించిన అలాంటి సమస్యలు ఏమైన ఉంటే పోలీసుల దృష్టికి తీసుకోని వస్తే పరిష్కరిస్తామన్నారు. ప్రతినెలకు ఒకసారి ఎస్సీఎస్టీ కాలనీలో ప్రజా సమస్యల కోసం సివిల్ రైట్స్‌డేను నిర్వహించే విదంగా అధికార యంత్రాంగం చొరవ తీసుకుందని సిఐ రాము వివరించారు.

## అబార్సన్‌చేయడంతో అస్వస్థతచెంది మహిళమృతి

– తల్లిపిర్యాదు మేరకు కేసునమోదు – ఎఎస్ఐ

**పగిడ్యాల, జూలై 31,ప్రభాతవార్త**

నాలుగు నెలల గర్బవతికి అబార్సన్ చేసిన అనంతరం ఇంటికి వచ్చి అస్వస్థత చెంది మృతి చెందిన సంఘటన పగిడ్యాల మండలం బీరవోలులో మంగళవారం చోటుచేసుకుంది. తల్లి పిర్యాదు మేరకు ముచ్చుమర్రి ఎఎస్ఐ సుబ్బారావు కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు బుధవారం సాయంత్రం తెలిపారు.గడివేముల మడలం గని గ్రామానికి చెందిన శ్రీవాణితో బీరవోలుకు చెందిన తెలుగు లోకేష్‌తో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కూతుళ్లువున్నారు. అయితే శ్రీవాణి నాలుగు నెలల గర్బవతి అస్వస్థతకు గురికావడంతో శివమ్మ నందికొట్కూరులోని ఆర్ఎంపి డాక్టర్ గీతారాణి వద్ద అబార్సన్ చేయించాదు. అనంతరం ఇంటికి వచ్చిన శ్రీవాణి తీవ్ర అస్వస్థతకు గురికావడంతో చికిత్స నిమిత్తం ప్రభుత్వ అసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. శ్రీవాణి భౌతికకాయానికి పోస్టుమార్టు నిర్వహించి బుధవారం మృతురాలి తల్లి శివమ్మ పిర్యాదుమేరకు కేసునమోదు చేసినట్లు ముచ్చుమర్రి ఎఎస్ఐ సుబ్బారావు తెలిపారు.

## రసాభాసగా..ఆత్మకూరు పురపాలక సంఘం కౌన్సిల్ సమావేశం

: వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ చైర్మన్, అధికారుల మధ్య వాదోపవాదనలు

: ప్రజా సమస్యలను గాలికి వదిలివేసి సంబందం లేని వాటిని ఎలా అభివృద్ధి చేస్తారంటూ..

: ప్రభుత్వం మాది మా అభివృద్ధి పనులు మేమే చేపడుతాం

: రచ్చరచ్చగా మారీన కౌన్సిల్ సమావేశంలో బాయ్‌కాట్ చేసిన కౌన్సిలర్లు

: సమావేశానికి ఇద్దరు మున్సిపల్ వైఎస్ చైర్మన్‌లు గైర్హజరు




**ఆత్మకూరు,జూలై31, ప్రభాతవార్త:**

పురపాలక సంఘంలో 24వార్డుల పరిధిలో వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాల్సిన అధికార యంత్రాంగం కౌన్సిలర్లు కలసికట్టుగా అభివృద్ధి పనులు చేపట్టాల్సి ఉంది సాదారణ కౌన్సిల్ సమావేశంలో గురువారం పట్టణంలోని పురపాలక సంఘంలో రసబసగా కౌన్సిల్ సమావేశం కొనసాగింది. మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆజెండాలో తిర్మాణించిన కొన్ని అంశాలను వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ చైర్మన్ అధికారులను ప్రశ్నించారు. ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన అంశాలు లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. దాదాపు అరగంట సేపు అధికారులకు, కౌన్సిలర్లకు వాదోపవాదనలు జరిగాయి. మొత్తం ఆజెండాలో ఉన్న 6 అంశాలలో కొన్ని మాత్రమే కౌన్సిలర్లు తిరస్కరించారు. వర్షాకాలంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకోని కౌన్సిలర్ల ప్రమేయం లేకుండా అధికారులు ఎలా తీర్మాణం చేశారని ప్రశ్నించారు. ఆంజెండాలో ఉన్న అంశాలను వ్యక్తిగతంగా తీసుకోని కౌన్సిలర్ల ప్రమయం లేకుండానే ఆజెండాను తయారు చేయడంపై మున్సిపల్ అధికారులపై కౌన్సిలర్లు అగ్రహం వ్యక్తం చేశారు. చివరకు సాదారణ కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలందరు బాయ్‌కాట్ చేసి బయటికి వెళ్లిపోయారు. ప్రభుత్వం మాదే మీకు అధికారం లేదు. ప్రజలకు ఎలాంటి సేవలు అందించాలో మాకు తెలసు అంటూ అధికారులు చెప్పుకోచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ రమేష్‌బాబు, కోఆప్షన్ సభ్యులు ఎంప రషీద్, టిపిఓ రామకృష్ణ, ఇంజనీరింగ్ ఏఈ షాహీద్, ఓబులేసు, వార్డు కౌన్సిలర్లు సుల్తాన్, పాణ్యం పార్వతి, రంగస్వామి, ప్రకాష్‌రావు, హరిప్రసాద్, సుగుణమ్మ, బోయ పార్వతి, బోయ లక్ష్మమ్మ, గౌస్‌లాజం, తదితరులు పాల్గొన్నారు.



## రైతుతో మమేకం అనే.. కార్యక్రమంలో పాల్గొన్న జెడిఎ

**ఆదోని రూరల్ జూలై 31 ప్రభాతవార్త.**

రైతుతో మమేకం అనే కార్యక్రమంలో భాగంగా గురువారం ఆదోని మండల పరిధిలోని ధనాపురం గ్రామానికి చెందిన రైతు ధనుంజయ కుటుంబాన్ని వ్యవసాయ శాఖ జిడిఏ వరలక్ష్మి సందర్శించారు రైతుకు వ్యవసాయానికి సంబంధించిన సలహాలు సూచనలు తెలియజేశారు జెడిఎ : గత సంవత్సరంలో ఏ పంట సాగు చేసావ్ ఎంత దిగుబడి వచ్చింది రైతు: నాకు రెండు ఎకరాల పొలం ఉంది పత్తి పంట సాగు చేశాను ఎకరాకు 11 కింటాలు చొప్పున 22 క్వింటాళ్లు వచ్చిందన్నారు జెడిఎ : రెండు ఎకరాలకు కలిపి ఎంత పెట్టుబడి పెట్టావ్ నికర లాభం ఎంత రైతు: రూ 1 10 000 రావడంతో రూ 50 000 పెట్టుబడి కింద ఖర్చు అయింది. రూ 60000 నికర లాభంగా మిగిలిందని తెలియజేశారు జెడిఎ: ఈ సంవత్సరం ఏమి పంట సాగు చేశావు రైతు: మిరప పంట( బ్యాడికి రకం) సాగు చేశానని తెలియజేశారు జెడిఎ: రసాయనిక ఎరువులు తగ్గించి సేంద్రీయ ఎరువులు వాడకం పెంచాలని వివరించారు ఇంటి పరిసరాలలో కూరగాయలు పండ్లు పూల మొక్కలు పెంచడం ద్వారా ఆహార భద్రతను మెరుగుపరచుకోవచ్చని రైతుకు తెలియజేశారు పచ్చళ్ళు కారం తయారీ వంటి స్మాల్ స్కేల్ పరిశ్రమల ద్వారా అదనపు ఆదాయం సంపాదించవచ్చన్నారు సాగు చేస్తున్న ప్రధాన పంటలతోపాటు అంతర పంటలు వేసుకుంటూ ఆదాయాన్ని పెంచుకోవచ్చని రైతు ధనంజయకు వివరించారు ఈ కార్యక్రమంలో ఏడిఏ బాలవర్ధిరాజు వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ ఏఈఓ సతీష్ సిబ్బంది రైతు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు



## నాటుసారా స్థారాలపై ఎక్సైజ్ పోలీసుల దాడులు

– 450 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

– నాటుసారా తయారు చేస్తే జైలుకు పంపుతాం

– ఎక్సైజ్ సీఐ సైదుల్

**ఆదోనిటౌన్, జూలై31, ప్రభాతవార్త;**

నాటుసారా స్థావరాలపై ఎక్సైజ్ పోలీసులు గురువారం దాడులు నిర్వహించారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్‌శాఖ నవోదయం 2.0లో భాగంగా ఆదోనిలో ఇస్వీ చెరువులో 450 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసి 10 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ ఎస్.కె.జె.సైదుల్ తెలిపారు. బోయగేరికి చెందిన బోయ చిన్నరంగాను అరెస్టు చేశామన్నారు. గతంలో నాటుసారాయి కేసుల్లో పట్టుబడిన బోయగేరికి చెందిన బోయ ఈరన్న, వాల్మీకి రాములో పాటు బెల్లం వ్యాపారస్తులు ఎం.ఓబేలుష్, గురురాజలను తహసీల్దార్ వద్ద బైండోవర్ చేశామన్నారు. కర్ణాటక మద్యం అమ్మినా, విక్రయించినా, నాటుసారా తయారు చేసినా, అమ్మినా అలాంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.



## పోలీస్‌ను కొట్టిన వ్యక్తిపై కేసు నమోదు

**కొలిమిగుండ్ల, జూలై 31, ప్రభాతవార్తః**

కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని శ్రీలక్ష్మినరసింహాస్వామి 30-07-2025న పున: ప్రతిష్ట సందర్బంగా ముఖదా ్వరం వద్ద విధులు నిర్వహిస్తున్న స్పెషల్ పార్టీ కానిస్టేబుల్ జస ్వంత్‌కుమార్‌ను మదన భూపాల్‌రెడ్డి అనే వ్యక్తి ముఖంపై చేతితో కొట్టి దురా ్భషలాడారని విధులకు అటంకం కలిగించారని స్పెషల్ పార్టీ కానిస్టేబుల్ జస ్వంత్‌కుమార్ ఇచ్చిన అదేశాల మేరకు కొలిమిగుండ్ల పోలీస్‌స్టేషన్‌లో మదనభూపాల్‌రెడ్డిపై 132, 121, 126, 351 బిఎన్ఎస్ సెక్షన్ల మేరకు కేసు నమోదుచేసి విచారణ చేస్తున్నట్లు వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కొలిమిగుండ్ల ఇన్‌స్పెక్టర్ అఫ్ పోలీస్ తెలిపారు.